# ఆర్గాన్ న్యూస్

VOICE OF DEMOCRACY

తెలుగు దినపత్రిక

సంపుటి :17 సంచిక :164 ఖమ్మం, తెలంగాణ బుధవారం 09.07.2025 పేజీలు :12, వెల : 2/-

Circulating to : Hyderabad, Khammam, Warangal, Nalgonda, Karimnagar, Adilabad, Medak and Mahabubnagar



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి "ఆర్గాన్ న్యూస్" ఛానల్, దినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని నియోజకవర్గాల నుంచి రిపోర్టర్లు కావలెను.

పూర్తి వివరాలకు సంప్రదించండి

98481 56178







రాముడి జన్మస్థలం

## నేపాల్

- శివుడూ.. విశ్వామిత్రుడు కూడా మావారే
- నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు

10



03

అధికారం లేకపోయేసరికి

## కేటీఆర్ నిలవడం లేదు

- పదేళ్ల పాలనలో వారు వెలగబెట్టిన చరిత్ర ప్రజలకు తెలుసు
- రేవంత్‌ను గోకుడు ఎందుకు.. తిట్లు తినడమెందుకు?
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



# యూరియా కోటా పెంచండి

- కేంద్ర మంత్రి నడ్డాకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ అభివృద్ధికి చేయూతనివ్వాలని పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి
- కేంద్రం ఆమోదించిన 596 కోట్లు విడుదల చేయండి



**న్యూఢిల్లీ, జూలై 08 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన దిల్లీ పర్యటనలో రెండో రోజు మంగళవారం ఇద్దరు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్టానికి యూరియా కోటా పెంచాలని ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ, వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక సాయం, హైదరాబాద్-విజయవాడల మధ్య నూతన పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, హైదరాబాద్-బెంగళూరు మధ్య తలపెట్టిన పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా అభివృద్ధి చేయడంపై చర్చించారు. రాష్ట్రంలో ఎరువుల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఆ సమస్య గురించి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి వివరించారు. మిగతా 2 లో

## మోదీకి బ్రెజిల్ అత్యున్నత పురస్కారం

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి గుర్తింపు..




**బ్రసీలియా:** భారత ప్రధాని నరేంద్రమోదీకి బ్రెజిల్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదర్న్ క్రాస్' లభించింది. ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేయడంలో ఆయన కృషి, కీలకమైన ప్రపంచ వేదికలపై ఇరు దేశాల సహకారాన్ని పెంపొందిస్తున్న తీరుకు గానూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా మంగళవారం దీనిని మోదీకి ప్రదానం చేశారు. ఇలాంటి అంతర్జాతీయ పురస్కారాలను మోదీ అందుకోవడం ఇది 26వ సారి. ఈ పురస్కారం తనకు మాత్రమే కాకుండా 140 కోట్లమంది భారతీయులకూ గర్వకారణమని, ఇవి ఉద్వేగపూరిత క్షణాలని ఆయన పేర్కొన్నారు. డ సిల్వాతో ద్వైపాక్షిక చర్చల అనంతరం మోదీ మాట్లాడుతూ అన్ని వివాదాలనూ చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది తమ ఏకాభిప్రాయమని చెప్పారు. అనిశ్చితి, ఉద్రిక్తతలు రాజ్యమేలుతున్న తరుణంలో సుస్థిరత, సమతౌల్యతకు ఇరు దేశాల భాగస్వామ్యం మూలస్తంభంలా నిలుస్తుందన్నారు. రక్షణ రంగంలో సహకారం బలోపేతం కావడం పరస్పర విశ్వాసానికి చిహ్నమని పేర్కొన్నారు. పర్యావరణం, శుద్ధ ఇంధనం రెండు దేశాలకూ ప్రధానాంశాలని, రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2,000 కోట్ల డాలర్లకు చేర్చాలనేది లక్ష్యమని చెప్పారు. ఉగ్రవాదాన్ని, దానికి మద్దతు ఇచ్చేవారిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని సంయుక్త పత్రికా ప్రకటనలో మోదీ స్పష్టంచేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఔషధాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై నేతలు చర్చించుకున్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే..

- ఆరు గ్యారెంటీలు.. 420 హామీలతో మోసం
- నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధం
- కొడంగల్‌లో ఎంతమందికి రైతుబంధు పడలేదో తెలుసా?
- ప్రెస్‌క్లబ్ వద్ద కేటీఆర్ బృందం హంగామా




మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. చర్చ సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ ఇవాళ ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ అన్నారు.

03




# కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కేటీఆర్ విమర్శలపై డిప్యూటీ సిఎం భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు.

03



## మేడిగడ్డ బ్యారేజీకి 1.18 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం

02

సమ్మక్క బ్యారేజీ 38 గేట్లు ఎత్తివేత



02

## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి



04

## డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు.

# నైపుణ్యాలు ఉంటున్నా.. ఆవిష్కరణలు ఏవీ?

- మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు
- బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు




దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావా ల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటీలు, ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు.

04



## రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

- ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం
- వృథాగా పోతున్న 2వేల టిఎంసిలు వాడుకోవాలి
- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు
- శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల
- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు

03



## మేడిగడ్డ బ్యారేజీకి 1.18 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం

### సమ్మక్క బ్యారేజీ 38 గేట్లు ఎత్తివేత

**మహదేవపూర్ :** మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఎగువ నుంచి 1,18,850 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో 85 గేట్ల నుంచి దిగువకు వదులుతున్నారు. బ్యారేజీ సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా.. ఏడో బ్లాక్ దెబ్బతిన్నప్పటి నుంచి నీటిని నిల్వ చేయడం లేదు. మరోవైపు గోదావరికి వరద ప్రవాహం పెరగడంతో ములుగు జిల్లా తుపాకులగూడెంలోని సమ్మక్కసాగర్ బ్యారేజీ వద్ద 38 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ డీఈఈ శరత్‌బాబు, ఏఈఈ సాయిరాం తెలిపారు. దేవాదుల ఇన్‌టేక్‌వెల్ వద్ద నాలుగు పంపులతో నీటి పంపింగ్ కొనసాగుతోంది. బ్యారేజీలో 83 మీటర్ల నీటిమట్టానికి గాను 79.95 మీటర్ల మేర నీరు ఉంది. 6.94 టీఎంసీలకు గాను 4.143 టీఎంసీల నిల్వ ఉంది. ఎగువ నుంచి బ్యారేజీకి 2,35,680 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతుండగా.. 2,92,450 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్‌టేక్‌వెల్ నుంచి ఫేజ్–2లో రెండు, ఫేజ్–3లో రెండు.. మొత్తం నాలుగు పంపుల ద్వారా 1,078 క్యూసెక్కుల నీటిని భీంఘనపూర్ రిజర్వాయర్‌లోకి పంపిణీ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

- యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**హైదరాబాద్, జూలై 8 :** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ–(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలించింది. అనంతరం నిర్వహణ లోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యానించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ 44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది. మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఉఃఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## బిఆర్ఎస్ నిలదీస్తే గానీ కదలరా

- కల్వకుర్లి కల్వకుర్తి ఆన్ చేయడం మా ఒత్తిడే
- మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 8 :** ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్ఎస్, కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఉపాధి హమీ ఎపిఒలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. చేసిన పనికి వేతనాలు రాక ఉపాధి హమీ సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటు–ంబ పోషణ భారమై సతమతమవుతుంటే ఈ ప్రభుత్వం పట్టనట్లు–వ్యవహరించడం దుర్మార్గం అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి మనోవేదనకు గురై ఉపాధి హామీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పారిశుధ్య కార్మికులకు కూడా వేతనాలు రాక గ్రామాల్లో పారిశుద్ధం పడకేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారు..? ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి హామీ ఎపిఒలు, పారిశుధ్య కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# యూరియా కోటా పెంచండి

(మొదటిపేజీ తరువాయి)

"ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్–జూన్ నెలల మధ్య 5 లక్షల టన్నులు సరఫరా చేయాల్సి ఉండగా 3.07 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ సమయంలో యూరియా అవసరం ఉన్నందువల్ల నిరాటంకంగా సరఫరా చేయాలి. జులై నెలకు సంబంధించి దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా 63 వేల టన్నులు, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న దాంట్లో 97 వేల టన్నులు సరఫరా చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు 29 వేల టన్నులు మాత్రమే అందించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేశీయంగా ఉత్పత్తి అయ్యే యూరియా కోటా పెంచాలి. యూరియా సరఫరాకు తగ్గట్టు రైల్ రేక్‌లను పెంచాలి" అని కేంద్ర మంత్రికి రేవంత్‌రెడ్డి విన్నవించారు.

### పీయూష్ గోయల్ ముందు నాలుగు డిమాండ్లు

కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాలుగు ప్రధాన డిమాండ్లు ఉంచారు. జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ అభివృద్ధిబీ హైదరాబాద్–వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో అంతర్భాగమైన వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక సాయంబీ హైదరాబాద్–విజయవాడల మధ్య నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఫీజిబిలిటీ స్టడీబీ హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా అభివృద్ధి చేయడం.. వీటిలో ఉన్నాయి. జహీరాబాద్ పారిశ్రామిక నగరాభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ.596.61 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని రేవంత్‌రెడ్డి కోరారు. ఈ స్మార్ట్ సిటీకి అవసరమైన విద్యుత్తు, నీటి సరఫరా, ఇతర మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రధాన నగరాలైన హైదరాబాద్–విజయవాడ మధ్య పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధ్యయనం మొదలుపెట్టామని, ఇందుకు కేంద్రం సహకారం అందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో అత్యున్నత మౌలిక వసతులతో రక్షణ, ఏరోస్పేస్ పార్క్ ఏర్పాటు చేసిందని, ఈ నేపథ్యంలో హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలనుకుంటోందని, కేంద్రానికి త్వరలో ప్రతిపాదనలు సమర్పిస్తామని, వాటికి తమ వంతు చేయూత అందించాలని గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం కలవాలనుకున్నా కేంద్ర మంత్రి తండ్రి కన్నుమూయడంతో ఆ భేటీ సాధ్యం కాలేదు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ కావాలని భావించినప్పటికీ ఆయనకున్న సమయాభావం వల్ల వీలుపడలేదు. నడ్డా, గోయల్‌లతో సమావేశాల్లో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలి

- సభలో సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధం
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదు
- మంత్రి పొన్నం, కాంగ్రెస్ నేతల ఆగ్రహం




**హైదరాబాద్ :** ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలు.. మాజీ మంత్రి కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపే స్థాయి కేటీఆర్‌ది కాదని విమర్శించారు. తనతో చర్చించేందుకు రేవంత్‌రెడ్డి రావాలని సవాల్ చేసి, మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వచ్చిన కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తీరును ఖండించారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, అసెంబ్లీ ఆవరణలోని సీఎల్పీ మీడియా హాలులో ఎమ్మెల్యేలు టి.రాంమోహన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌లు మాట్లాడారు. పొన్నం మాట్లాడుతూ.. 'కేటీఆర్‌కు ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవమున్నా సీఎం రేవంత్ చెప్పినట్టు కేసీఆర్‌ను సభకు తీసుకురావాలి లేదంటే, ఆయనతో లేఖ రాయించండి. అప్పుడు సభలో మీరు అడుగుతున్న అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధం. సభలో చర్చ జరిగితే అది రికార్డయి ఉంటుంది. ప్రజల మధ్య చర్చ జరుగుతుంది. భవిష్యత్‌లో తెలంగాణకు ఎవరేం చేశారో సమాజానికి తెలుస్తుంది. చేతనైతే అసెంబ్లీలో చర్చకు రావాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారాస బలం ఏంటో మరోసారి తెలిసిపోతుంది' అన్నారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'కేసీఆర్ సవాల్ విసిరితే సీఎం రేవంత్ వస్తారు. ఆయన్ను నేను ఒప్పిస్తా. కేటీఆర్‌కు ఆ స్థాయి లేదు. కేటీఆర్‌తో చర్చకు నేను సిద్ధం' అన్నారు. రాంమోహన్‌రెడ్డి, యెన్నం, కవ్వంపల్లి, అద్దంకి, వెంకట్‌లు మాట్లాడుతూ.. 'కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రారు.. ప్రతిపక్షంలో ఉంటే అసెంబ్లీకి రారు.. పదేళ్లు అన్ని వర్గాలను వంచించిన చరిత్ర ఆయనది. ప్రతిపక్ష నేతగా విఫలమైనందుకు కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కేటీఆర్ అసహనంలో ఉన్నారు. ఆయన రాజకీయాలకు పనికిరారనే కేసీఆర్ దూరం పెట్టారు. కేటీఆర్ వల్ల భారాసకు ఒక్క ఓటు కూడా రాదు' అని పేర్కొన్నారు. మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఒక ప్రకటనలో కేటీఆర్‌ను హెచ్చరించారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా ప్రయత్నం

### - పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్ :** రాజ్యాంగాన్ని, చరిత్రను మార్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. పీసీసీ సంవిధాన్ బచావో కమిటీ ఛైర్మన్ డా.వినయ్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాజ్యాంగ పరిరక్షణపై సన్నాహక సమావేశం జరిగింది. ఇందులో మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, విశ్రాంత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొ.హరగోపాల్, సామాజికవేత్త శాంతాసిన్హా, మాజీ ఎంపీ మధుయాస్కీగౌడ్, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... "ప్రజల్లో ద్వేషాన్ని నింపి, మతం పేరిట సెంటిమెంటును రాజేసి పబ్బం గడుపుకోవాలని భాజపా కుట్ర పన్నుతోంది. ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం అమానవీయ చర్యలకు పాల్పడింది. మావోయిస్టులు చర్చకు సిద్ధమని ప్రకటించినా చలించలేదు" అని విమర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి... సోషలిజం, సెక్యులరిజంపై ప్రసంగించడంతో పాటు రాజ్యాంగ రూపకల్పన, దాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రొ.హరగోపాల్ మాట్లాడుతూ... "ఇటీవల గోవాలో జరిగిన ఆర్ఎస్ఎస్ సమావేశంలో మూడు రకాల తీర్మానాలు చేశారు. తొలిరోజు డెమోక్రసీ వద్దన్నారు. రెండోరోజు రాజ్యాంగం వద్దన్నారు. మూడోరోజు భారత దేశ పరిస్థితులు, సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా నూతన రాజ్యాంగం రాయాలి" అని తీర్మానాలు చేశారన్నారు.

## రూ.303 కోట్లు.. కంటోన్మెంట్ అభివృద్ధికే

### కిషన్‌రెడ్డి లేఖలతో రక్షణ మంత్రి నిర్ణయం



**హైదరాబాద్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ భూములకు పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే మొత్తాన్ని.. కంటోన్మెంట్ అభివృద్ధికే కేటాయించాలని తాను చేసిన విజ్ఞప్తులకు రక్షణ మంత్రి సానుకూలంగా స్పందించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల కోసం కంటోన్మెంట్ భూములను రక్షణ శాఖ హెచ్ఎండీఏకి బదిలీ చేయనుంది. "ఆ భూములకు పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రూ.303.62 కోట్ల పరిహారం జమ చేయాల్సి ఉంది. ఈ నిధులను కేంద్రానికి కాకుండా కంటోన్మెంట్ ప్రాంతంలో వెచ్చించేందుకు అనుమతివ్వాలని పలుమార్లు రక్షణ మంత్రికి లేఖలు రాశా. దీనికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సానుకూలంగా స్పందించారు. కంటోన్మెంట్ బోర్డు కు అనుబంధంగా ఎస్క్రో ఖాతా తెరచి, ఆ నిధులు కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకే ఉపయోగపడేలా మౌలిక వసతుల కల్పనకు ఉపయోగించాలని ఆదేశాలిచ్చారు" అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

### ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్, జూలై 8 :** ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్' ను 'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటున్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది.
బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

## రైల్ రోకో ట్రైలర్ మాత్రమే

### 42శాతం బిసి రిజర్వేషన్లపై కవిత



**హైదరాబాద్, జూలై 8 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. రైల్ రోకో కేవలం –ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు. రైల్ రోకోకు మద్దతు, బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. తాము ఒబిసిని అని చెప్పుకునే ప్రధాని మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ప్రతిపాదించారు.

## భద్రాచలం ఈవోపై దాడి దుర్మార్గం

### చంద్రబాబు వెంటనే స్పందించాలన్న మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, జూలై 8 :** భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

### బోనాల ఉత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూలై 8 :** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు– పూర్తి చేయాలని సూచించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు– వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని–టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు–కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే..

- ఆరు గ్యారెంటీలు.. 420 హామీలతో మోసం
- నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధం
- కొడంగల్‌లో ఎంతమందికి రైతుబంధు పడలేదో తెలుసా?
- ప్రెస్‌క్లబ్ వద్ద కేటీఆర్ బృందం హంగామా



**హైదరాబాద్, జూలై 8 :** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంశాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷–చీలో సీఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం.

### అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధం

బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు.

### కొడంగల్‌లో ఎంతమందికి రైతుబంధు పడలేదో జాబితా సిద్ధం

రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు.

### నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు

రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు. రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చుని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియా ఓతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.



## మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

### నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

**హైదరాబాద్, జూలై 8 :** జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు. ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాఫ్లెహ్ పాల్గొన్నారు. వీరితో పాటు– ఏఎ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు–వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1–స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ–లు పూర్తయిన తర్వాత అక్టోబర్–నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు– ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

- లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రకు రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్, జూలై 8 :** తాను దమ్మిని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. దమ్మి కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు–తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

## భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

- పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**భద్రాచలం, జూలై 8 :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు– ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు.

## అధికారం లేకపోయేసరికి కేటీఆర్ నిలవడం లేదు

- పదేళ్లు పాలనలో వారు వెలగబెట్టిన చరిత్ర ప్రజలకు తెలుసు
- రేవంత్‌ను గోకుడు ఎందుకు.. తిట్లు తినడమెందుకు?
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 8 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళుతున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం డిల్లీ వెళ్ళారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు డిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

## రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

- ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలరు సాగునీటి సౌకర్యం
- వృథాగా పోతున్న 2వేల టిఎంసిలు వాడుకోవాలి
- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు
- శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల
- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు



**శ్రీశైలం, జూలై 8 :** రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోషకరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

### శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు

అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు–నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం.

### బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీ–ఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

### సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది

తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటు న్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగు తోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కేటీఆర్ విమర్శలపై డిప్యూటీ సిఎం భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**మహబూబాబాద్, జూలై 8 :** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్‌కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు.

### బిఆర్ఎస్ నేతలు లక్ష కోట్లు దోచుకున్నారు

బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు– దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు– కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**మంత్రి సీతక్క మాట్లాడుతూ...** 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటుంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# ఎన్‌డీఏ పక్షాల డమ్మీ పాత్ర!



పేరుకే ఎన్‌డిఏ పాలన అయినా.. కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఏ పక్షాల మద్దతు అవసరం అయినా.. పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఏ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఏపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఏపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి.

పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు.

పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఏ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది.

దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేంద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఏ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

09-07-2025

ఎడిటర్

# నైపుణ్యాలు ఉంటున్నా.. ఆవిష్కరణలు ఏవీ?

- మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు
- బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు



**న్యూఢిల్లీ, జూలై 8 :** దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు, ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానికి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి. డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

## రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?

**ముంబయి, జూలై 8 :** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ. 85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి.

### రూ.85.67 వద్ద డాలర్ మారకం

డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ. 85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి




పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు.

### రూపాయి కుదేలు

భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్‌ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతులపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# భారతీయ నర్సు నిమిషకు.. జులై 16న మరణశిక్ష అమలు

**యెమెన్ :** యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. ఇటీవలే యెమెన్ దేశాధ్యక్షుడు రషాద్ అల్ అలిమి ఇందుకు ఆమోదం తెలపగా.. ఈ నెల 16న ఆమెకు శిక్ష అమలు చేయనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన విషయాన్ని కేరళలోని నిమిష కుటుంబీకులకు యెమెన్ జైలు అధికారులు తెలియజేసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ప్రియను కాపాడేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందని భారత విదేశాంగ శాఖ ఇటీవల పేర్కొన్న నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. కేరళ పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష.. నర్సు కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. 2011లో వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకొన్నారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష-థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొన్నారు. అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. కొన్నేళ్ల తరవాత ఆమె భర్త, కుమార్తె కేరళకు వచ్చేశారు. నిమిష యెమెన్‌లోనే ఉంటూ సెంటర్‌ను కొనసాగించారు. ఈ సమయంలో మెహది.. ప్రియను తన భార్యగా పేర్కొంటూ వేధింపులకు గురిచేస్తూ ఆమె పాస్‌పోర్టు లాక్కొన్నాడు. అతడిపై



2016లో ప్రియ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. చివరికి 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని ఆమె భావించింది. మోతాదు ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పడేసింది. అక్కడి నుంచి సౌదీకి పారిపోతుండగా ఆమెను అరెస్టు చేశారు. ఈ కేసులో ఆమెకు మరణశిక్ష పడింది.

# సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్, జూలై 8 :** నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# తమిళనాట ఘోర ప్రమాదం

- గేటు వద్ద స్కూల్ వ్యాన్‌ను ఢీకొన్న రైలు
- ఇద్దరు విద్యార్థుల మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

**చెన్నై, జూలై 8 :** తమిళనాడులో ఘోర ప్రమాదం చోటు-చేసుకుంది. కడలూరు జిల్లా చెమ్మంగుప్పంలో ప్రైవేట్ స్కూల్ వ్యాన్‌ను రైలు ఢీకొట్టింది. రైలు వెళ్లే సమయానికి గేటు-వేయక పోవడంతో ఈ ఘోరం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రాథమిక నివేదికల ప్రకారం 10 మందికి పైగా విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో స్కూల్ వ్యాన్ నుజ్జునుజ్జు అయినట్లు- కనిపిస్తోంది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఘటనపై అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటినా రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు. కాగా, ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. రైల్వే గేట్ కీపర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.



# ఆర్మీ మాజీ అధికారికి సైబర్ కేటుగాళ్ల బురిడీ..

## ఏపీకే ఫైల్ పంపి రూ.1.20లక్షలు కాజేత

**హైదరాబాద్:** సైబర్ మోసగాళ్ల ఉచ్చులో ఆర్మీ రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ చిక్కుకున్నారు. నగరానికి చెందిన 49 ఏళ్ల ఆర్మీ మాజీ అధికారికి సైబర్ కేటుగాళ్లు ఈ నెల 6న వాట్సప్ ద్వారా ఏపీకే ఫైల్ పంపించారు. అతని కారు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిందని, రూ.వెయ్యి జరిమానా చెల్లించాలని సూచించారు. అది నిజమని నమ్మిన బాధితుడు ఆ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేశాడు. అంతే.. వెంటనే అతని ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు నుంచి రెండు దఫాలుగా రూ. 1,20,409 డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. మోసపోయాయని గ్రహించిన బాధితుడు.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.





# రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్‌లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జిఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్

# అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి**

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ 2025-26 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణలు, అసాధారణ ప్రతిభాపాటవాలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్య సాహస కార్యక్రమాలు తదితర అంశాలలో అవార్డులను అందజేయబడతాయని సంక్షేమ అధికారి తెలిపారు. ఈ అవార్డుల కోసం 5 ఏళ్ళు ఆ పైబడి, 18 ఏళ్ళు లోపు ఉన్న బాలబాలికలు (31 జూలై 2025 నాటికి) ఉండాలని తెలిపారు. అవార్డును పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఏడేళ్లు ఆపైన బాలబాలికల కొరకు అద్భుతంగా కృషి చేసి వారి జీవితాల్లో మార్పు తెచ్చినవై ఉండాలని సంక్షేమ అధికారి అన్నారు. అర్హులైన బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలు ఆన్‌లైన్లో https://awards.gov.in అనే వెబ్ సైట్ లో 31 జూలై, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు, అట్టి దరఖాస్తు కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కలెక్టరేట్, రెండవ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 31, వి.వి. పాలెం, ఖమ్మం నందు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాంతీయం




# ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** ప్రమాదాల నివారణకై విధి నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం మంగళవారం టీ.జీ.ఎస్. ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు గారు హాజరై శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులందరికీ మద్యపానం వలన జరిగే అనర్థాల గురించి సోదాహరణలతో వివరించారు. అదేవిధంగా, బ్రహ్మకుమారిస్ సిస్టర్స్ నుండి గీత గారు ఇట్టి శిక్షణా కార్యక్రమానికి హాజరై, మానసిక ఒత్తిడులను ఎలా అధిగమించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ రీజనల్ మేనేజర్,శ్రీ. మల్లయ్య గారు, ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్ గారు, మణుగూరు డిపో మేనేజర్, శ్యాం సుందర్, వినాయకరావు, డిఐ సురేశ్,డ్రైవర్లు పాల్గొన్నారు.



# విద్యా ప్రాధాన్యతను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పేరుకే విద్యా కమిషన్‌ల ఏర్పాటు
- పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీ

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** సామాజిక,ఆర్థిక, అసమానతలు కలిగిన నేటి సమాజంలో విద్యా ప్రాధాన్యతను గుర్తించకుండా విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టి పేరుకే విద్యా కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఖమ్మం పట్టణం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పిడియస్‌యూ ఖమ్మం జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు బిగిపిడికిలి జెండాను లక్ష్మణ్ ఆవిష్కరించారు. అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప తీర్మానాన్ని వెంకటేశ్ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరై వారు పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురైందని తెలంగాణ సమాజం రేవంత్ రెడ్డిని గెలిపిస్తే నేడు కేసీఆర్ బాటలోని రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నాడని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ను గెలిపిస్తే ప్రజాపాలన వస్తుందంటూ ఊదరగొట్టి విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రణాళికలో రాసుకున్న కాంగ్రెస్ నేడు నిస్సిగ్గుగా ఏడు శాతానికి మించి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యాలయానికి కేటాయించిన బడ్జెట్ ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే సగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలు అస్తవ్యస్తంగా ఉండి అసౌకర్యాల నడుమ నడుస్తుంటే మరోపక్క స్కిల్ యూనివర్సిటీలు తెస్తామని అంటూ 26 వేల పాఠశాలలు మూసివేతకు గురవుతుంటే నియోజకవర్గాలలో న్యూ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపిస్తామని అంటే విద్యారంగం విధ్వంసానికి పాల్పడనేమేనని వారన్నారు. ఉన్న పాఠశాలలో సౌకర్యాలు కల్పించకుండా కొత్త వాటిని తీసుకురావడం అంటే విద్యను పెట్టుబడిదారులకు అప్పగించడమేనని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించే చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని వారు తెలిపారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల మీద ఆధారపడి తమ చదువులు కొనసాగిస్తున్నారని నాలుగేళ్లుగా విద్యార్థులకు ఎనిమిది వేల కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని తక్షణమే ఫీజు బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పి డి యస్ యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల అశోక్,పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అనుసరించే విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థులు ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలలో భాగస్వామ్యం అయి పోరాడితేనే విద్యార్థుల హక్కులు కాపాడబడుతూ తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని వారు అన్నారు. కార్యక్రమంలో పిడియస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి శశి,జిల్లా నాయకులు కార్తీక్, యశ్వంత్, సందీప్, సాధిక్, సురేష్, పుదీల పృథ్వీ, నాసిర్, అశోక్ ,శ్రీను, పేర్ల వెంకటేష్, ప్రసాద్, పాషా, ప్రాణవ్, స్టాలిన్, నరేందర్, అనూష, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం/ పెనుబల్లి, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యా రు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న స దుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతా యని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు.



విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్ట ర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడె న్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** మోడీ తీసుకొచ్చిన కార్మిక నాలుగు లేబర్ కోడ్‌లను, మోటార్ రంగముపై ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది కార్మికులను రోడ్ల పాలు చేసే మోటార్ యాక్టివ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆటో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య, ఆటో జేఏసీ నాయకులు పాల్వంచ కృష్ణ, జిల్లా ఉపేందర్, సత్తార్, మోహన్ రావు కోరారు. మంగళవారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సమ్మె జయప్రదం కోసం ఆటో జేఏసీ సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. దీనిలో జి రామయ్య, పాల్వంచ కృష్ణ, మోహన్ రావు, సత్తార్, జిల్లా ఉపేందర్, మాట్లాడుతూ మోటార్ వాహన చట్టాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేయటం వలన ఆటో మోటార్ కార్మికులకు శాపంగా మారబోతుందని దాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జులై 9 వ తారీఖు నాడు జరిగే సమ్మెకు ఖమ్మం జిల్లాలో నగరంలో ఉన్న ఆటోలు సంపూర్ణ బంద్ ప్రకటించారు. కావున ప్రయాణికులు మరియు ఆటో కార్మికులు గమనించవలసిందిగా వారి విజ్ఞప్తి చేశారు. నాలుగు లేబర్ కోడ్ లవలన కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి తీసుకపోవటానికి నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కుట్ర




చేస్తుందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను, ఆపాలని, పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు, కనీస మద్దతు ధర నిర్ధారించాలని, చట్టపరమైన హామీ ఇవ్వాలని, ఈ డిమాండ్ల సాధన కోసం జులై 9న జరిగే సమ్మెకు ఆటో కార్మికులు సమయత్వం కావాలని వారు పిలుపునిచ్చారు నేడే పెవి లియన్ గ్రౌండ్ నుండి భారీ ప్రదర్శన లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టియు సి ఐ నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, ఆటో జేఏసీ నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, ఎస్ వెంకటేశ్వర్లు, మైసా ఆంజనేయులు, వేణు, సలీం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న బాల విప్ర సంస్కృతి సంబరం

**బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాస్**

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జూలై 8 :** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టిన బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఈనెల 13వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి లో "బాల విప్ర సంస్కృతి" సంరంభం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాప కార్యదర్శి బాల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నాడు పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ ఈ కార్యక్రమంలో ప్రముఖ సినిమా హీరో బాలాదిత్య గౌరవ అతిథిగా ఎం లక్ష్మీనరసింహచార్యులు బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు, ప్రముఖ నటులు పోలా ప్రగడ జనార్దన్ రావు ప్రముఖ టీవీ చలనచిత్ర నటుడు ఉప్పులూరి సుబ్బారాయ శర్మ హాజరవుతారని కార్యక్రమానికి సమాధ్యక్షులుగా బాల శ్రీనివాసులు మోహన కుమార్ గాంధీ ప్రధాన కార్యదర్శి, కార్యక్రమ వ్యాఖ్యాతగా ఆంజనేయులు వ్యవహరిస్తారని, కార్యవర్గ సభ్యులు వి వెంకట కిషన్ రావు పావని శర్మచొప్పకట్ల రాము, సండెల్ చంద్రశేఖర్, మిర్తి పాటి రామం, ఎన్నారై ఇంచార్జి వెంకట రామారావు హాజరవుతారని కార్యక్రమంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 6 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరు గంటల నుండి 9 గంటల వరకు అతిథుల ప్రసంగం బహుమతి ప్రధానోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయని కోరారు.




# నేలకొండపల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**నేలకొండపల్లి, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** నేలకొండపల్లి మండల కేంద్రం లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి తో పాటు నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు . ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, పీజు రీయింబర్స్ మెంట్,రైతులకు రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్పనాయకుడన్నారు.ఆయన మరణించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తు ఆయన అడుగు జాడల్లో ముందుకు నడవాలని వారు తెలిపారు.ఈసందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,మాజీ సర్పంచి మామిడి వెంకన్న,వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్,దోసపాటి శేఖర్,కుక్కల హనుమంతరావు, రేగురి హనుమంతరావు,లక్కం ఏడుకొండలు, మైస శంకర్, లక్కం ఏడుకొండలు, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి,గెల్లా జగన్మోహన్ రావు,మార్కెట్ డైరెక్టర్ సూర్య పెల్లి రవి,నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవెల్లి నాగరాజు, నేలకొండపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారావత్ రాధాకృష్ణ,నేలకొండపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారుతి కోటి,మాజీ ఎంపీటీసీ చిలకల సీతారామమ్మ, నాగిరెడ్డి, కుక్కల ఆదాం,మోర మల్లయ్య, కోడి రెక్కల వినోదు, రాయపూడి నారాయణరావు,సుభాన్, బోయినపల్లి శీను, సోడిపొంగు వెంకన్న,కొండబాల రాంబాబు,తోట వాసు,మదర్ సాహెబ్, సోమన బోయిన సాయి నవీన్,గోరింట్ల చంటి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ చిట్టింశెట్టి వెంకటేష్ ,కైలాసపు వెంకటేశ్వర్లు,కడియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

**పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శంకర్ రెడ్డి**

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జులై 8 :** తెలంగాణ భారతీయ జనతా పార్టీ నూతన రథసారధి నారప రాజు రామచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిల్ విండో చైర్మన్ కులాలు శంకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాంచందర్రావును కలిసి శంకర్ రెడ్డి ఆయనకు శాలువతో పుష్పగిచంతో సన్మానించి మిఠాయి తినిపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా రామచంద్రరావు నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోడూరు సోమేశ్వర్ బచ్చన మోని కాశీనాథ్ యాదవ్ మల్లికార్జున్ జగన్ ముదిరాజ్ శివరాం రెడ్డి నరసింహ రాజేష్ రెడ్డి జే దామోదర్ రెడ్డి జంగం తదితరులు పాల్గొన్నారు.

ఆర్గాన్ న్యూస్
6
తెలంగాణ
బుధవారం
9 జూలై 2025
www.organnews.in
organ.today@gmail.com
@organnews

ప్రాంతీయం




## నేటి నుండి మెగా ఆధార్ క్యాంప్ ప్రారంభం

- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు, ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క
- భూ సమస్యలు పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం అమలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**కేసముద్రం, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** మహబూబాబాద్ జిల్లా సోమ్లాతండ, గ్రామపంచాయతీ కేసముద్రం మున్సిపాలిటి పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ట్రైకార్ చైర్మన్ బెల్లాయ నాయక్, తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహబూబాబాద్ పరిధిలో (07) పనులకు గాను అంచనా వ్యాయం 71.43 కోట్ల తో రహదారులు, పురపాలక పట్టణ అభివృద్ధి, ట్రైబల్ వెల్ఫేర్, నూతన సబ్ స్టేషన్ నిర్మాణం, శంకుస్థాపనలు, కేసముద్రం పరిధిలో (36) పనులకు గాను అంచనా వ్యాయం 223,35 కోట్లతో కేసముద్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, రహదారులు, భవనాల శాఖ, పట్టణంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం 12 కోట్ల రూపాయలు మంజూరు, తెలంగాణ ట్రాన్స్మిషన్ నూతన సబ్స్టేషన్ నిర్మాణం, సీసీ రోడ్లు కల్వర్టులు అంతర్గత అభివృద్ధి పనులు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నూతన గిడ్డంగుల నిర్మాణం, దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధి పనులు, తదితర శంకుస్థాపనలు చేశారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలు



పంపిణీ, జిల్లాలోని స్వయం సహాయక 11263, గ్రూపులకు 2129. లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు. మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ యావత్తు ప్రపంచం ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రైతు భరోసా, రుణమాఫీ, వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం అమలు నిధుల పెంపు, ప్రభుత్వ పాఠశాలలో కాస్మోటోకి చార్జీల పెంపు, నూతన డైట్ మెనూ అమలు, త్రాగునీరు, సాగునీరు, తదితర అనేక పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఖమ్మం పోలీస్ కమిషనర్, కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను తాక్కట్టుపెడుతున్న కేంద్రం తీరుకు నిరసనగా బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగి రావాలని సమ్మెకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్ లో అయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులపై దాడికి పాల్పడోతోందని, ప్రజాస్వామ్య, రాజ్యంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువస్తున్న సంస్కరణలు, చట్టాలు దోపిడీ వర్గాలకు మేలుచేసే విధంగా ఉన్నాయని, కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం కుట్రచేస్తోందని, విమర్శించారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం చెందడంతో పేద, సామాన్య ప్రజలు రెండుపూటలా తినలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సమ్మె విజయవంతంకోసం జిల్లా వ్యాపితంగా సిపిఐ శ్రేణులు, అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న కేంద్రానికి సార్వత్రిక సమ్మె గుణపాఠం కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ప్రజలు, వ్యాపారవర్గాలు సమ్మెకు సహకరించాలని సాబీర్ పాషా కోరారు.

## పార్టీల గుర్తింపు రద్దుకు షోకాజ్ నోటీసులు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి**




**మేడ్చల్ ఆర్గాన్ న్యూస్ జులై 8:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఎలాంటి ఎన్నికలలో పోటీచేయకుండా ఉన్న పార్టీలకు షోకాజు నోటీసులను జారిచేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం సెక్షన్ 29ఏకింద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రిజిస్టర్ ఐన తెలంగాణ స్టూడెంట్స్ య-ునైటెడ్ ఫర్ నేషన్, బహుజన సమాజ్ పార్టీ (అంబేద్కర్ పూలే )రెండు పార్టీల గుర్తింపు రద్దుకు షోకాజు నోటీస్లను జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికలలో పోటీచేయక పోవడానికి గల కారణాలను వివరిస్తూ వ్రాత పూర్వకంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల సంఘం అధికారికి అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెండు పార్టీల అధ్యక్ష. కార్యదర్శులు ఈ నెల 11వ తేదీ లోగా అఫెడవిట్, సహాయపత్రాలను అందచేయాలని అన్నారు. దీనిపై ఈ నెల15న కమిషన్ విచారణ చేపడుతుందని ఈ విచారణకు ఆయా పార్టీల అధ్యక్ష కార్యదర్శులు హాజరుకావలసి ఉంటుందని కలెక్టర్ మనుచౌదరి వివరించారు.

## కాకతీయ యూనివర్శిటీ 23వ స్నాతకోత్సవం

- పాల్గొన్న త్రివేణి- కృష్ణవేణి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్
- అభినందించిన పలువురు ప్రముఖులు



**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** కాకతీయ యూనివర్సిటి 23వ స్నాతకోత్స ము సోమవారం జూలై 07 న వరంగల్ క్యాంపస్ అడిటోరియం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజి హైదరాబాద్, కాకతీయ యూనివర్సిటి పాలక మండలి సభ్యులు, ఎకడమిక్ సెనేట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ ప్రముఖులు త్రివేణి-కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత, సెక్రటరీ, కరస్పాండెంట్ గొల్లపూడి జగదీశ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ భావిభారత నిర్మాణాలకు విద్యార్థులే నవనిర్మితులు అని చెప్పారు. అదేవిధంగా పాలకవర్గ సభ్యులతో యూనివర్సిటి అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినారు. ఈ సమావేశంలో గొల్లపూడి జగదీశ్ తన యొక్క విలువైన సూచనలు, సలహాలు తెలియజేసారు. సాత్నకోత్సవం లో పాల్గొన్న గొల్లపూడి జగదీశ్ ని త్రివేణి-కృష్ణవేణి సంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు పుర:ప్రముఖులు, కుటుంబసభ్యులు, అభినందనలు తెలియజేసారు.



## వసతి గృహాలను ఆకస్మిక తనికి చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూలై 8:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం, వేపలగడ్డ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహంలోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్‌లను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్ ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించారు.

## సార్వత్రిక సమ్మెకు ఎస్కేఎం సంపూర్ణ మద్దతు

**ఎస్కేయం జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య.**



**కోదాడ టౌన్, ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్ జూలై 8 :** దేశవ్యాప్తంగా మోడీ అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఎస్కేయం జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య పిలుపునిచ్చారు.లాల్ బంగ్లా లో జరిగిన సయుక్త సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ ను తీసుకురావటం ఫలితంగా కార్మికులపై అధిక పనిభారం మోపుతున్నారని ఇప్పటికే కార్మికులకు ఎనిమిది గంటల పని నుండి10 గంటల వరకు పెంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మోడీ సర్కార్ పై వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతున్నారని కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్లో తేవాలని వారు డిమాండ్ చేశారు.వామపక్షాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఆ చట్టాన్ని రద్దు చేసేందుకు మోడీ సర్కారు ప్రయత్నిస్తుంది అని వారు విమర్శించారు. ఇప్పటికైనా మోడీ సర్కార్ తమ విధానాల్ని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మాల పెళ్ళి రాములు,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,బి కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు,సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, తెలంగాణ రైతు సంఘం చిలుకూరి మండల అధ్యక్షులు వీరబాబు పాల్గొన్నారు అని తెలిపారు.



## వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**భద్రాచలం, ఆర్గాన్ న్యూస్, జూలై 8:** జిల్లా లోని భద్రాచలం నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పాత మార్కెట్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో సాధారణ ప్రజల జీవితాల్లో సరికొత్త అధ్యాయాన్ని తెరలేపిన మహానేత అని, రైతుల కోసం ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను తీసుకువచ్చి కోట్లమంది గుండెల్లో నిలిచారని అన్నారు. ఆయన చూపిన మార్గం ఈనాటి నాయకులకు ప్రస్తుత ప్రభుత్వానికి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆయన సిద్ధాంతాల మార్గంలోనే నడుస్తూ పేదలకు తోడుగా నిలిచే విధంగా పని చేస్తుందన్నారు. రాజన్నను స్మరించుకోవడం అంటే కేవలం పూలమాలలు వేసి నివాళులు అర్పించడం మాత్రమే కాదని, ఆయన కలలు కన్న సమాజం కోసం ప్రతి రోజు పనిచేయాలని గుర్తు చేసుకోవడమేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

**మందమర్రి, ఆర్గాన్ న్యూస్ జులై 8 :** స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున నిర్వహించారు. సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్ర కార్మిక శాఖ మైనింగ్ శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొతుకు ఉదయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు ఆలం శంకర్, గోగుల రాజయ్య, ఎర్ర రాజు, ముడారపు శేఖర్, విజయ్, షరీఫ్, రాచర్ల రవి, బీరం శ్రీనివాస్, పోలు సంపత్, రాకం సంతోష్, రంజిత్ గౌడ్, నాంపల్లి వేణుగోపాల చారి, రాం రాజేష్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయానికి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు




**జడ్చర్ల ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జూలై 8 :** మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని (ఎంఈఓ) మండల పరిషత్ కార్యాల యంగా (ఎంపీడీవో) కార్యాలయంగా మార్చిన విషయాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు హ మ్మగల బాల రాజు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి ప్రభుత్వం కేటాయించిన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయంగా మారుతీ విద్యా వ్యవస్థకు ద్రోహం చేస్తున్నారని, దీనితో ఎంపీడీవో కార్యాలయానికి తరచుగా ప్రజలు ప్రజాప్రతినిధులు వస్తూ ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు అరుగుతున్నా యని ప్రతి ఒక్కరూ పాఠశాల ముఖద్వారం నుండి వాహనాలను తీసుకొని వస్తూ వెళుతూ దీనివల్ల పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్న విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అదే విధంగా పాఠశాల ఆవరణలో వాహనాలు నిలిపి పార్కింగ్ స్థలం లాగా మారుస్తున్నారని పాఠశాల రెండు ముఖద్వారాలు తెరిచి ఉండడం వల్ల బయట నుంచి పందులు వచ్చి పాఠశాలలో ఉన్న మొక్కలు వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని భూమిలో తవ్వి బొక్కలు పెడుతున్నా యని దీనితో నీరు నిలిచి ఈగలు దోమలు పెరిగే విద్యార్థిని విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని రాత్రి సమయంలో ధూమపానం మద్యపానం సేవించేవారు పాఠశాల ఆవరణను వాడుకుంటున్నారని వీటిని చూసి భవిష్యత్తులో యువత చెడిపోయే అవకాశం ఉందని తక్షణమే ఈ కార్యాలయాన్ని మండల విద్యాశాఖకు కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, రవీందర్,అనిల్,పవన్,ప్రభా మణికంఠ,బాలకోటి విగ్నేష్, పాండు, సాయి, గణేష్, వేణు పాల్గొన్నారు

ప్రాంతీయం

### తెలంగాణలో ఐటిడిఏలో ఇంజినీరింగ్ శాఖలో

# ఇన్‌చార్జి పదోన్నతి పేరుతో అక్రమ దందా

- గిరిజన గ్రామాలు అభివృద్ధి కీ నోచుకోని గ్రామాలు మరెన్నో
- గిరిజనుల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి ఫలాలను దోచుకుంటున్న గిరిజన ఇంజినీరింగ్ వ్యవస్థ
- ఈ దోపిడీలపై సిబిఐ విచారణ చేపట్టాలి
- గొండువన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి



**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి కీ గొండువన సంక్షేమ సంఘం విన్నపము గిరిజనుల కోసము కేంద్రము కేటాయించిన పలు అభివృద్ధి ఫలాలను దోచుకుంటున్న గిరిజనా ఇంజనీరింగ్ తాత్కాలిక ఎఫ్ ఏ సి ఉద్యోగుల అక్రమ ఆస్తులపై సిబిఐ విచారణ జరుపాలని పూనెం సాయి అన్నారు దొడ్డి దారిన పదోన్నతులు తీసుకొంటున్న ఎఫ్ ఏ సి ఇంజనీరింగ్ వ్యవస్థ పై కేంద్ర నిఘా సంస్థల చేత విచారణ జరుపాలని విన్నవిస్తున్న గిరిజన సంఘాలు గిరిజన ఇంజనీరింగ్ శాఖలో కేవలము దోచుకోవటానికి మాత్రమే తాత్కాలిక ఎఫ్ ఏ సి ఉద్యోగులకి పదోన్నతులు ఇచ్చి గిరిజనాభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారు భారత దేశములో ఎక్కడ లేని అవినీతి అక్రమ పదోన్నతులు కేవలము ఐ టి డి ఏ ల పరదిలో లో ని గిరిజన ఇంజనీరింగ్ శాఖ లో మాత్రమే ఉన్నాయి కాబట్టి ఉద్యోగుల అక్రమ ఆస్తులపై సిబిఐ విచారణ కోరుతున్న గిరిజన సంఘాలు సీనియారిటీ ప్రకారము క్లాస్ 4 ఉద్యోగుల నుండి చీఫ్ ఇంజనీర్ పోస్ట్ వరకు నిబంధనల ప్రకారము రెగ్యులర్ పదోన్నతులు కేటాయిస్తే అవినీతి తగ్గే అవకాశము ఉంటుందని అన్నారు గిరిజన ఇంజనీరింగ్ లో తీవ్ర అవినీతి పెరుగడానికి ప్రధాన కారణము చీఫ్ ఇంజనీర్ ఆఫీసులోని సూపరిండెంట్ అర్హత లేనివారి దగ్గర లక్షల రూపాయలు తీసుకోని అన్ని పోస్టుల్లో జూనియర్ అసిస్టెంట్ నుండి అటెండర్/బీపీవో/జటివో /ఏ టి వో /టి వో /ఏ ఈ/డి ఈ/ఈ ఈ/సి ఈ చీఫ్ ఇంజనీర్ వరకు సీనియారిటీ పట్టించుకోకుండా ఎఫ్ ఈ సి పదోన్నతి పేరుతొ వర్కింగ్ ఆరెంజ్మెంట్ పేరుతొ తప్పుడు విధానములో ఫైల్ ప్రాసెసింగ్ చేసి అక్రమార్కులకు అద్యులు సూపరిండెంట్ అధికారి మాత్రమే చీఫ్ ఇంజనీర్ ఆఫీస్ సూపరిండెంట్ తో పాటు గిరిజన ఇంజనీరింగ్ లోని అన్ని డివిజన్ ల సూపరిండెంట్ అధికారులకు నార్కో పరీక్షలు నిర్వహిస్తే కోట్ల రూపాయల పదోన్నతుల వ్యవహారము డెప్యూటేషన్ దందా అర్హత లేని వారికి కేటాయిస్తున్న పదవుల చిట్టా మొత్తము బయటకు తీయాలని గిరిజన సంఘాల విన్నపము ఈ అవినీతి అక్రమాలకు వారధిగా ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్ కేంద్రముగా ఒక తాత్కాలిక వర్క్ ఇన్స్పెక్టర్ కంప్యూటర్ ఆధ్వర్యములో లావాదేవులు జరుపుతున్నట్టు పసిఘట్టిన గిరిజన సంఘాలు ప్రతి డివిజన్ నుండి తాత్కాలిక ఉద్యోగిలకి పదోన్నతుల ఎర చూపి కోట్లు వాసులు చేసినట్టు సమాచారము డబ్బులు సరిపోలేదని మరికొన్ని ఫైనాన్స్ లో ఇవ్వాలని ముక్కు పిండి వసూలుచేస్తున్న వరంగల్ ఉద్యోగి పై సిబిఐ ఏసీబీ కీ కూడా ఫిర్యాదు చేసిన గిరిజన సంఘాలు గత కొద్దీ రోజులుగా ఏ ఈ డి ఈ ఈ ఈ ప్రమోషన్స్ లో కూడా లక్షల రూపాయలు వాసులు చేసి సీనియారిటీ తో సంబంధం లేకుండా అక్రమ ఎఫ్ ఏ సి పదోన్నతులు ఇప్పించి కోట్లకు పడిగేత్తిన తాత్కాలిక వర్కిన్స్పెక్టర్ ఆస్తులపై గౌరవ రాష్ట్రాపతి గవర్నర్ ఎస్టీ కమిషన్ కి పిర్యాదు చేసే యోచనలో గొండువన సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి కీ గిరిజన శాఖ మంత్రి కీ విన్నపము తక్షణమే ఎఫ్ ఏ సి తాత్కాలిక ఉద్యోగుల అవినీతి పై సిబిఐ సీబీసీఐడి విచారణ కు ఆదేశాలు ఇవ్వాలని విన్నపము గిరిజన ఇంజనీరింగ్ ఎఫ్ ఏ సి వ్యవస్థను రాష్ట్ర స్థాయిలో పూర్తి గా రద్దు పరచి అన్ని పోస్టుల్లో రెగ్యులర్ పదోన్నతులు కల్పించినట్లయితే అవినీతి లేని పూర్తి స్థాయి గిరిజనాభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందుతాయని గొడవన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి అన్నారు.



## బంట్వారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిఎంహెచ్ఓ

**వికారాబాద్, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** బంట్వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని న జిల్లా మెడికల్ ఆఫీసర్ లలిత దేవి సందర్శించారు వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు అనంతరం రిజిస్టర్లు తనిఖీ చేసి తగిన సూచనలు సలహాలు చేశారు అనంతరం డాక్టర్ మజీద్ ఖాన్ తమ హాస్పిటల్ కు సిబ్బంది కొరత ఉందని జిల్లా మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు దీంతో వారు సానుకూలంగా స్పందించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మజీద్ ఖాన్ తెలిపారు ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మజీద్ ఖాన్ సిహెచ్ఓ శివకుమార్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ రవి నాయక్ పాషా ఆసుపత్రి మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన

## నిస్వార్థ నేత వైయస్సార్

**జడ్చర్ల ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ జూలై 8 :** రాజపూర్ మండలం చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర వైయస్సార్ రాజశేఖర్‌రెడ్డికి చిత్రపటానికి నివాళి అర్పించి ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన వారిలో నిస్వార్థ నికార్స్ అయిన నేతలలో వైయస్సార్ ఒకరిని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ సందర్భంగా కత్తెర కృష్ణయ్య యాదవ్ ఆయన మాట్లాడుతూ ఆయన 76 జయంతి సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి మండు వేసవిని కూడా లెక్కచేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి అధికారాన్ని కట్టబెట్టిన ఆ వ్యక్తి వైయస్సార్ అని వైయస్సార్ పేరు స్మరణకు రాగానే ముందుగా అందరికీ గుర్తు వచ్చేది ఆయన పంచ కట్టు అని తెలుగు సాంప్రదాయం అంటే ఆయనకు ఎక్కడా లేని గౌరవం అని పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తెర కృష్ణ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ రమణ, రమేష్, శేఖర్ గౌడ్, మల్లేష్, శ్రీను, నజీర్ బెగ్ పాల్గొన్నారు.

## చుక్క రమేష్ మృతికి కారణం మంత్రి సీతక్కనే

### మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి



**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, జులై 08 :** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మీడియా సమావేశం చుక్క రమేష్ అనే వ్యక్తి కి మూల కారణం మంత్రి సీతక్క కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు కాంగ్రెస్ నాయకుల వేధింపులే కారణం చుక్క రమేష్ కుమ్మరి నాగయ్య కుటుంబాలు పరామర్శించన విషయం సీతక్క తెలుసా మీ కుటుంబం లో గొడవలు గురించి మేము ఏమైనా ఎప్పుడైనా మాట్లాడామా ని కొడుకు ని పై ఎన్నో సార్లు కొట్టాడు మేము అది చెప్పా మా ఒంటరి మహిళా అనే నువ్వు నీ పర్సనల్ వ్యక్తులను దాచుకుంటున్నవ్ దాని ప్రమాణం పై సమ్మక్క గద్దలపైకి వస్తావా వాట్సాప్ మెసేజ్ చేసిన రమేష్ పై పోలీసులతో ఒత్తిడి చేయించింది మంత్రి సీతక్క శాంతియుతంగా నిరసన చేస్తాం అంటే అనుమతి లేదన్నా పోలీసులు కాంగ్రెస్ బైక్ ర్యాలీ కి ఎలా అనుమతి ఇచ్చారు బిఆర్ఎస్ కార్యకర్తలపై ఎంత ఒత్తిడి తెచ్చి ఒడిదోడుకులు ఓర్చుకుని నిరసన దీక్ష విజయవంతం చేసారు. సీతక్క నిర్ణయాలు వాళ్ళ జిల్లా అధికార యంత్రాంగం పోలీస్ శాఖ ఇబ్బందులు ఎదురుకుంటుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై పోలిస్ కేసులు పొలిటికల్ బెదిరింపులు చేస్తున్నారు. సీతక్క ఆదివాసీని అనే ముసుగులో దొరసానితనం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎరువులు లేక అరిగోసలు పడుతున్నారు ఫారెస్ట్ అధికారులను పెట్టి గిరిజనులపై దాడులు చేస్తున్నది మీరుకాదా ములుగు జిల్లాలో అభివృద్ధి కి కారణం బిఆర్ఎస్ పార్టీ మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు ఇందిరమ్మ ఇల్లులో అనర్హులకు ఇల్లులు ఇస్తున్నారు. మంగపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంత్రి నీ నిలదీస్తుంటే పోలీసులు అడ్డుపడ్డారు 50 వేలు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్త బహిరంగంగా చెప్పాడు మేము ఆరోపణలు చేస్తున్నామన్న మంత్రి మరి వాళ్ళ కార్యకర్తలు నిలదీతకు సమాధానం ఇవ్వాలి. మాజీ జెడ్పీటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ములుగు మండల అధ్యక్షుడు సానికోమ్ము రమేష్ రెడ్డి తుమ్మ మల్లారెడ్డి ఆకుతోట చంద్రమౌళి టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్ గొర్రె సమ్మయ్య కవ్వంపల్లి బాబు గండి కుమార్ ఇరుప విజయ వాంకుడోత్ రాందాసు దూడబోయిన శ్రీను గజ్జి నగేష్ అజ్మీర యశ్వంత్ కవ్వంపల్లి రాజు దేవర రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి

**సూర్యాపేట ఆర్గాన్ న్యూస్ జూలై 8:** మోతె మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి – స్వీట్లు పంపిణీ చేస్తూ వేడుకలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమం లో బొక్క రామచంద్రారెడ్డి, పగడాల వెంకట్ రెడ్డి, పగడాల గిరిధర్ రెడ్డి,బొక్క ఉపేందర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, సిద్దుల శ్రీను కుంట పద్మారెడ్డి, నిమ్మనగోటి లింగయ్య, గున్నాల నరేష్ రెడ్డి,తురక వీరస్వామి, గూండా నాగేశ్వర రావు చల్లా రవి చికూరు శ్రీను వెగ్గళం సత్యం తదితరులు పాల్గొన్నారు.



### తప్పుడు ప్రచారం చేస్తే

## సహించేది లేదు

- పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు
- ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య

**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, జులై 08 :** మంగళవారం రోజున కమలాపురం గ్రామం లోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు బేవర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ7 తేది రోజున రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లలో కమలాపురం గ్రామంలో అవకతవకలు జరిగాయని ఇండ్ల ఎంపికలో డబ్బులు తీసుకొని ఎంపిక చేశారు అని మాకు అన్యాయం జరిగింది అని ఎస్కే పర్వీన గాజర్ల రాజు ను వాళ్ల ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేయడం పూర్తిగా అవస్తవం అని తెలియజేస్తూన గుమ్మడి సోమ్మయ్య ఏ నాయకుడు అయినా డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేశారో 24 గంటల్లోగా నిరూపించాలని ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమ్మయ్య అన్నారు లేనియెడల అధిష్టానం నిర్ణయం మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు ఎస్సీ సామాజిక వర్గానికి నాలుగు ఇండ్లను కేటాయించడం జరిగింది అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓసి కులాలలో అందరికి న్యాయం జరిగేలా అధికారులతో ఎంక్వయిరీ చేసిన తరువాతనే కచ్చితంగా అర్హులైన వారికే ఇండ్ల ఎంపిక జరిగిందని గుమ్మడి సోమ్మయ్య అన్నారు కమలాపురం గ్రామంలో ఎల్ 1లిస్టులో అర్హులైన జాబితాలో 1136 ఉన్నారని అందులో 27 ఇండ్లకు పట్టాలు వచ్చాయి ఇంకా అధికారుల వెరిఫికేషన్ లో 18 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయి అర్హులైన ప్రతి పేదవాళ్లకు క్రమ పద్ధతిలో విడుదల వారీగా పార్టీ లకు అతీతంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా నిరాశకు చెందవద్దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్ సీనియర్ నాయకులు చింత పున్నారావు నిమ్మల రాంబాబు లతో పాటుగా జిల్లా మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు



**సూర్యాపేట, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమం చట్టంను చేర్చి అనేక సవరణలకు పూనుకున్నదని దీంతో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు ప్రమాదం ఏర్పడిందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు అన్నారు. స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలంటూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ, యాజమాన్యాల కు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ను ఈ లేబర్ కోడ్ లలో చేర్చి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు వచ్చేటటువంటి సెస్ కు ఆటంకాలు కల్పించడంతో నిధి సమీకరణ తగ్గుతుందని అన్నారు. 12 ఫీట్ల కంటే తక్కువ హైట్ నుండి బిల్డింగ్ పై నుండి ప్రమాదం జరిగితే బెనిఫిట్స్ ఇవ్వమని,పాత బిల్డింగ్ లకు రిపేర్ చేస్తూ ప్రమాదం జరిగితే బెనిఫిట్స్ ఇవ్వమని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ బిల్డింగ్ నిర్మాణాలప్పుడు ప్రమాదం జరిగితే భరణం చెల్లించలేమని కొర్రీలు పెట్టటం అంటే కార్మికుల సంక్షేమ పథకాలకు ఎసరు పెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలను మెరుగు పరచాలని పోరాటాలు చేస్తుంటే మరోవైపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఈ బోర్డులను అప్పజెప్పాలనే ఆలోచన దుర్మార్గమైనదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకోవడానికి, హ, ఆటో డ్రైవర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జులై 9న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, వెంకన్న, మల్సూర్, హరి తదితరులు పాల్గొన్నారు.




## టూరిజం శాఖకే వన్నెతెచ్చిన పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట ఆర్గాన్ న్యూస్ జూలై 8:** తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పటేల్ రమేష్ రెడ్డి సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్ గుప్త తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పటేల్ రమేష్ రెడ్డి కార్పొరేషన్ పదవి చేపట్టి తెలంగాణను టూరిజం హబ్‌గా మారుస్తున్నారని కొనియాడారు. పురాతనమైన ఉండ్రుగొండ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి తో పాటు సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ కు కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్. ఊర రామమూర్తి యాదవ్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణా రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్ మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న,నిమ్మల వెంకన్న,తండు శ్రీనివాసు గౌడ్,వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్,పిల్లల రమేష్ నాయుడు,కుంచం అంజయ్య తదితరులు పాల్గొన్నారు

### దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి

## సంస్మరణ సభను విజయవంతం చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, జూలై 08 :** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో బండమీద చందుపట్ల గ్రామంలో భారత విప్లవోద్యమా రథ సారదులు దేవులపల్లి వెంకటేశ్వర్ రావు,తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభ ఈనెల 12న అక్కల దేవి గూడెం గ్రామ సమీపంలో గల దేవులపల్లి వెంకటేశ్వర్ రావు స్మారక సమాధి వద్ద నిర్వహించనున్నట్లు యుసిసిఆర్ఐ ఎంఎల్ నాయకులు తెలిపారు ఈ సందర్బంగా విప్లవ అభిమానులు సంస్మరణ సభకు భారీగా తరలిరావాలని పిలుపునిస్తూ చందుపట్ల గ్రామంలో కరపత్రం విడుదల చేశారు నాయకులు మాట్లాడుతు దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగి రెడ్డి ఇద్దరూ జులై నెలలోనే అమరులైనారని ఈ ఇద్దరి నాయకులకు కూడా తమ రాజకీయ జీవితాన్ని విద్యార్థి దశ నుండే ప్రారంభించారని నాలుగు దశాబ్దాలకు పైగా అనేక పోరాటాలను నిర్బంధాలను ఎదుర్కొంటూ తమ జీవితం చిట్టచివరి వరకు విప్లవకారులుగా కొనసాగి రహస్య జీవితంలోనే అమరులైనారని వారి మొక్కవోని దీక్ష ఈనాటి యువతరానికి ఆదర్శప్రాయం కావాలి యుసిసిఆర్ఐ యం.యల్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు అదే విధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దేవులపల్లి వెంకటేశ్వరరావు భూమి భుక్తి విముక్తి కోసం పోరాటం చేశారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్ యుసిసిఆర్ఐ ఎంఎల్ జిల్లా నాయకుడు నల్లగొండ వేంకన్న, మాజీ ఎంపీటీసీ కోడి బండ్లయ్య ఉప్పల మల్లయ్య నల్లగొండ లింగయ్య, గోగుల వేంకన్న అభిమల్ల వెంకన్న బచ్చలకూరి రాణి బచ్చలకూర వెంకటేష్ గుద్దేటి మధుసూదన్ ఎర్ర సుమన్ కోడి బిక్షం నల్లగొండ చంద్రయ్య సిద్దోడు జానకి రాములు పాల్గొన్నారు.



### బంట్వారం బిఆర్ఎస్ గ్రామ కమిటీ

## అధ్యక్షులుగా గుర్రపు నరేష్

**వికారాబాద్ ఆర్గాన్ న్యూస్ జూలై 08 :** బంట్వారం మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులను ఈరోజు నియమించడం జరిగింది బంట్వారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుర్రపు నరేష్, సెల్ అధ్యక్షులు జాజికర్త లక్ష్మణ్, సోషల్ మీడియా నుర్నంపల్లి బల్వంత్, యువజన అధ్యక్షులు ఎన్నె రాంరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు పాలేపల్లి భాష సబ్ బిసి సెల్ అధ్యక్షులు టి రమేష్, సలహాదారులు దోరటి ఏలియా కొండిగారి నర్సింలు ఎర్ర అనంతి మౌలానా బర్వాద్ సుదర్శన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన విభాగమ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామ నాయకులు హాజరై ఎన్నుకోవడం జరిగింది.

ప్రాంతీయం



## విద్యుత్ డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

### పరిశీలించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి ప్రభాకర్

**బోనకల్, ఆర్గాన్ న్యూస్, జులై 08 :** మండల కేంద్రంలో ఎన్పీడీసీఎల్ హెచ్ఆర్డి డైరెక్టర్ ప్రభాకర్ స్థానిక అధికారులతో కలసి మంగళవారం నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయము, అసిస్టెంట్ డివిజన్ కార్యాలయము, రెవిన్యూ కార్యాలయాలు, ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. కార్యాలయాల ఏర్పాటు వలన అధికారులు ప్రజలకు దగ్గర ఉంటారని,విద్యుత్ సమస్యలు త్వరగా తగ్గించవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి, వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్, బోనకల్ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, విధ్యుత్ సిబ్బంది నరసింహారెడ్డి, రమేష్, రాజేష్, తిరుపతిరావు,అర్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలకు 35మంది విద్యార్థులు
- లింగాపూర్ ఎంపీపీఎస్ ఆదర్శనీయం
- తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని ప్రైవేట్ పాఠశాలల నుండి 35మంది విద్యార్థులు లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూరు మండలం లింగాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ కచ్చితంగా హాజరు కావాలని అన్నారు. అప్పుడే పిల్లల చదువు తీరును తెలుసుకోవచ్చని ఉపాధ్యాయులతో మాట్లాడి మరింత మెరుగుపరచవచ్చని అన్నారు ఐదవ తరగతి లోపు విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ అవసరమని ప్రభుత్వ పాఠశాలలో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 35మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో చేరడం గొప్ప విషయం అన్నారు ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను అభినందించారు. ఈ గ్రామంలో ఐదేళ్లు నిండిన అంగన్వాడి చిన్నారులు మొత్తం



మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరడం ఏడవ తరగతి పూర్తి చేసిన నూరు శాతం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరడం పట్ల కలెక్టర్ అభినందించారు ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు యూట్యూబ్ ఛానల్ ద్వారా తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా విధానాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు రెండవ తరగతి విద్యార్థినిని ఒడిలో కూర్చుండబెట్టుకొని న్యూస్ పేపర్ చదివించారు పలువురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వివరించారు అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తీసుకున్న చర్యల పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఎంఈఓ మధుసూదన్ తహసిల్దార్ విజయ్



కుమార్ ఎంపీడీవో వరలక్ష్మి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ జియ్యంగార్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన

మానకొండూరు మండలం లింగపూర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు లబ్దిదారు తాళ్ల భాగ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని దశలవారీగా సొమ్ము జమ చేయిస్తామని అన్నారు లబ్ధిదారు ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తవుతున్నందున లక్ష రూపాయలు జమ చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి తహసిల్దార్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## పరిహారం కోసం రైతుల ఆందోళన

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** జాతీయ రహదారి 563 విస్తరణ కింద భూములు కోల్పోయిన రైతులకు రెండేళ్లు గడిచిన నష్ట పరిహారం అందలేదని మంగళవారం రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు వివరాల్లోకి వెళితే కేశవపట్నం గ్రామానికి చెందిన కొమురయ్య చంద్రయ్య అనే రైతులకు చెందిన 28 గుంటల భూమి జాతీయ రహదారి 563 కింద భూమిని కోల్పోయారు పరిహారం కోసం రైతులు ఉన్నతాధికారులకు తమ గోడును వెల్లబోసుకున్న ఫలితం లేకుండా పోయింది వాహనాలకు అడ్డుగా బైఠాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు సమాచారం అందుకున్న స్థానిక తహసిల్దార్ సురేఖ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత రైతులతో మాట్లాడి తమ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



## నేడు ఘనంగా సీత్లా పండుగ

**మహబూబాబాద్ జిల్లా, మరిపెడ, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** బంజారాలు జరుపుకునే మొదటి పండుగ సీత్లా ముఖ్యంగా బంజారా తెగలో ప్రకృతిని పశుసంపదను పంటలను కాపాడే దేవతైన సీత్లా మాతను పూజిస్తారు ఈ పండగను ఏటా ఆషాఢమాసంలో జరుపుకుంటారు భవాని మాతకు మహిళలు నైవేద్యంగా పాయసం ఉల్లిగడ్డ ఎండుమిర్చి గుగ్గిళ్ళును సమర్పిస్తారు.



## శెట్టి అన్నపూర్ణకు టిఆర్ఎస్ నాయకుల నివాళి

**చింతకాని ఆర్గాన్ న్యూస్ జూలై 9 :** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనతి కాలంలో అనారోగ్యాతో చికిత్స పొందుతూ సోమవారం హైదరాబాద్ లో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, టిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు మాజీ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి శేషగిరి, మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య టిఆర్ఎస్ నాయకులు నాయకులు వెంకట రామారావు, మనకెన రమేష్, గురిజాల హనుమంత రావు,కురుగుంట్ల రవీంద్ర రెడ్డి, శెట్టి మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, శ్రీకాంత్, సతీష్ సందర్శించి నివాళ్లు అర్పించారు. అందరితో కలుపుగోలు గా ఉంటూ మంచిగా మాట్లాడే అన్నపూర్ణ మృతి పట్ల గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగి పోయారు. ఆమె మృతిని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు, నిన్న మొన్నటి వరకు అందరితో కలిసి ఉన్న ఆమె ఒక్కసారి విగత జీవి కావటం తో బంధువులు , స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- రాజకీయాల్లో గెలుపోటములు సహజం
- ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి



**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తను తాను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రజలను ప్రభుత్వ నిధులను దోచుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీపల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గం గతంలో అభివృద్ధిలో పరుగుపెట్టిందని గతంలో మంజూరైన పనులను కొనసాగించకుండా వాటిని అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు పొత్తూర్ నుండి గుండ్లపెల్లి బెజ్జెంకి నుండి బేగంపేట గ్రామాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులను చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఉదయం 10గంటలకు చలో బైక్ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు కావున బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు యువకులు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ఎవరూ అధైర్యపడొద్దని త్వరలో మన ప్రభుత్వమే వస్తుందని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు మాజీ ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్ బీఆర్ఎస్ నాయకులు పాకాల మహిపాల్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇల్లు సందర్శించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, జులై 8 :** బూత్ స్థాయి అధికారులు కొత్త ఓటర్ల నమోదు సందర్భంలో క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటినీ సందర్శించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బూత్ లెవెల్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఓటర్లను నమోదు చేసినప్పుడు లేని ఓటర్లను జాబితా తొలగించినప్పుడు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు ఫారం 6, 7, 8 పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరూ ఓటు హక్కు లేకుండా ఉండరాదని సూచించారు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ పూర్తి ఆధారాలతో ఎప్పటికప్పుడు ఓటర్ల నమోదు తొలగింపు చేపట్టాలని తెలిపారు తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడంలో బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు కొత్తగా వచ్చిన నిబంధనలు మార్పులు సడలింపులపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండాలని ఏమైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు బూత్ లెవెల్ ఆఫీసర్లలో ఎవరైనా ఇంటర్ పూర్తి చేయని వారు ఉంటే ఓపెన్ స్కూల్లో తప్పకుండా చేరాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఎంపీడీవో ఆర్ వేణుగోపాలరావు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపిఓ రాజగోపాల్ రెడ్డి ఎలక్షన్ డిటి మనోజ్ పాల్గొన్నారు.

## నిజాయితీ నిరూపించుకున్న ఆర్టీసీ డ్రైవర్

- పోగొట్టుకున్న బ్యాగును ప్రయాణికుడికి తిరిగి అప్పగింత
- డ్రైవర్‌కి పలువురు అభినందనలు

**బోనకల్, ఆర్గాన్ న్యూస్, జూలై 07 :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన సిహెచ్ హనుమంతరావు అనే ప్రయాణికుడు హైదరాబాదు నుండి మధిర కు వస్తున్న బస్సులో ప్రయాణిస్తూ తన బ్యాగ్ ను మర్చిపోయి బోనకల్ క్రాస్ రోడ్ లో బస్సు దిగి వెళ్ళిపోగా, బస్సు డిపో కు వెళ్లిన తర్వాత సీట్ లో ఉన్న బ్యాగ్ ను గమనించి న డ్రైవర్ వెంకటేశ్వర్లు బ్యాగ్ లో రెండు వేల రూపాయల నగదు, బంగారు నెక్లెస్,బంగారపు చైన్, బంగారపు చెవి దిద్దులు, మొబైల్ ఫోన్ ఉండగా సుమారు 10 లక్షలు విలువ చేసే బ్యాగును సదరు ప్రయాణికుడి కి ట్రాఫిక్ ఇంచార్జ్ బి.వెంకటేశ్వర్లు, మధిర బస్టాండ్ కంట్రోలర్,ఎస్. కె. కాలేషా, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో అందజేయడం జరిగింది.




పోగొట్టుకున్న బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు డ్రైవర్ వెంకటేశ్వర్లు కు, డిపో మేనేజర్ డి. శంకర్రావు,కు మధిర డిపో సిబ్బంది కి సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా బ్యాగ్ ను అప్పజెప్పిన డ్రైవర్ కు పలువురు అభినందించారు.



## ప్లాంటేషన్ బాధితులకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదు

- ప్లాంటేషన్‌లోనే పోడుదారుల మకాం
- పోడును సందర్శించిన ప్రజాసంఘాలనాయకులు

**కారేపల్లి, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** మండల పరిధిలోని మాణిక్యారం ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు సాగు చేసుకుంటున్న పేదలకు అన్యాయం జరిగితే ఉద్యమిస్తామని ప్రజా సంఘాల నాయకులు మంగళవారం పోడు ప్రదేశాన్ని సందర్శించి హెచ్చరించారు ప్లాంటేషన్ బాధితులు పోడులోనే మకాం వేసి అధికారుల నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు.ప్లాంటేషన్ పోడుపై ఫారెస్టు అధికారులు ప్రజాప్రతినిధులు మభ్యపుచ్చి రోజులు గడపటం తప్ప ఏమి చేయక పోవటంతో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తున్న బాధితులను ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ప్లాంటేషన్ పోడు వద్దకు ఫారెస్టు డివిజనల్ అధికారులు చేరుకోని బాధితులతో చర్చించారు ఎఫ్‌డీవో ఐదు రోజులు గడువు కోరగా తాము రెండు రోజులు ప్లాంటేషన్‌లో ఏమి సాగు చేయమని తమకు న్యాయం జరగకుంటే ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తామని పేర్కొన్నారు రెండు రోజుల వరకు తాము ప్లాంటేషన్ పోడు వద్దనే ఉంటామని ఎలాంటి పనులు చేయమని ఎఫ్‌డీవో తెలిపారు.

### పోడును సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు

ప్లాంటేషన్ పోడు ను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు నాయకులు కరపటి సీతారాములు పండగ కొండయ్య ఐనాల వెంకటేశ్వర్లు గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గి కృష్ణ నాయకులు కరపటి లక్ష్మయ్య ఎఫ్ఆర్‌సీ కమిటీ చైర్మన్ వజ్జా రామారావు లు ప్లాంటేషన్ పోడు వద్దకు చేరుకోని బాధితులతో మాట్లాడారు.తమకు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడుదారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నాయకులకు వివరించారు.


## ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణను వెంటనే ఆపాలి

- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**కారేపల్లి, ఆర్గాన్ న్యూస్, జూలై 8 :** ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేసి కార్మికులను కాపాడాలని 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కారేపల్లి మండల పరిధిలోని మాదారం డోలమైడ్ మైన్స్ గేటు ముందు ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి సింగరేణి రైల్వే బ్యాంకింగ్ తపాలా బిఎస్ఎన్ఎల్ లాంటి సంస్థలను ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయించటం దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధంగా ఉన్న మాదారం డోలమైడ్ మైన్స్ కూడా అభివృద్ధి పరచటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధంగా ఉన్న డోలమైడ్ మైన్స్ నిర్లక్ష్యానికి గురవుతుందని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకునే బాధ్యత ప్రజలు కార్మిక వర్గంపై ఉ



ందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే ప్రతి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైంది అని కార్మిక వర్గం నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాల్సిందేనని దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలతో పాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ సిహెచ్ సీతామాలక్ష్మి సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ ఏఐటియుసి డోలమైట్ మైన్స్ ప్రధాన కార్యదర్శి ఈరు నాయక్ గౌరవ అధ్యక్షులు కొల్లి వీరయ్య నాయకులు పాపినేని సత్యనారాయణ చెన్నంశెట్టి భూషయ్య బట్టు సంగయ్య తాత వెంకటేశ్వర్లు పుచ్చకాయల శ్రీనివాసరావు బొమ్మల కృష్ణ మేదరమట్ల ప్రేమ్చంద్ పోతనబోయిన రవి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




# 'రైల్‌వన్' సూపర్ యాప్

**రైలు టికెట్ల బుకింగ్‌కో యాప్.. ప్లాట్‌ఫామ్ టికెట్లకు మరో యాప్.. జర్నీలో ఫుడ్ బుకింగ్‌కి ఇంకో యాప్.. ట్రైన్ లైవ్ ట్రాకింగ్‌కి, ప్రయాణంలో సాయానికి.. గత కొంతకాలంగా ఇలా ఒక్కో అవసరానికి ఒక్కో యాప్ వాడుతూ వచ్చుంటారు. అన్నీ ఒక్క చోట ఉంటే బాగుండు కదా అనే ఆలోచన కూడా వచ్చే ఉంటుంది. మీ ఆలోచనకు తగ్గట్టుగా ఇండియన్ రైల్వేస్ ఓ కొత్త యాప్ తీసుకొచ్చింది. అదే 'రైల్‌వన్' సూపర్ యాప్. దీని ఫీచర్లు, వినియోగం తదితర పూర్తి వివరాలు మీ కోసం..**

- ప్లే స్టోర్/ యాప్ స్టోర్ నుంచి 'రైల్‌వన్' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- మొదటి స్క్రీన్‌లో అడిగిన వివరాలు ఇచ్చి యూజర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి.
- రిజర్వేషన్, అన్‌రిజర్వ్డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు.
- రిజర్వేషన్ ఆప్షన్‌లో ఐఆర్‌సీటీసీ యాప్ తరహాలోనే అన్ని క్లాస్‌ల టికెట్లను బుక్ చేసుకోవచ్చు.
- అన్‌రిజర్వ్డ్ ఆప్షన్‌లోకి వెళ్లి సాధారణ టికెట్లు, సీజనల్ పాస్‌లు కొనుగోలు చేయొచ్చు.
- యూటీఎస్ యాప్‌లో ప్లాట్‌ఫామ్ టికెట్ బుక్ చేయడానికి స్టేషన్‌కు మనం నిర్దిష్ట దూరంలో ఉన్నప్పుడే అయ్యేది. ఈ యాప్‌లో ఆ దూరం లిమిట్ లేదు.
- ఐఆర్‌సీటీసీ యాప్‌లో రైళ్ల సమాచారం, బుకింగ్ ఒకే విండోలో ఉండేవి. ఈ యాప్‌లో మీ కావాల్సిన రూట్‌లో రైళ్లను వెతుక్కునే సదుపాయం కల్పించారు.
- థర్డ్ పార్టీ యాప్‌ల అవసరం లేకుండా రైళ్ల లైవ్ ట్రాకింగ్ చూసుకోవచ్చు. ఎంత శాతం జర్నీ పూర్తయింది, తర్వాత ఆగే స్టేషన్ ఏది, వచ్చే స్టేషన్ ఏది లాంటి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు.
- సీటు ఇక్కడ బుకింగ్, ఫుడ్ అక్కడ బుకింగ్ అనే పరిస్థితి ఇక లేనట్లే. ఈ యాప్‌లోని 'ఆర్డర్ ఫుడ్' ఆప్షన్ ద్వారా ఆహారం ఆర్డర్ పెట్టొచ్చు.
- రైలులో ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన 'రైల్ మదద్' ఫీచర్‌ను ఈ యాప్‌లోనే పొందుపరిచారు.
- ప్రయాణం ఎలా సాగింది? రైల్వే స్టేషన్ ఎలా ఉంది? అనే ఫీడ్ బ్యాక్ రైల్వేకు ఈ యాప్ ద్వారా తెలియజేయొచ్చు. ఫీడ్ బ్యాక్ ఆప్షన్ ద్వారా ఈ పని చేయొచ్చు. రేటింగ్ కూడా ఇవ్వొచ్చు.
- ఆర్- వాలెట్‌లో డబ్బులు వేసి తర్వాత టికెట్ బుకింగ్ సమయంలో వినియోగించుకోవచ్చు.
- ఎక్కువగా ప్రయాణించే వారి వివరాలను గతంలో మాస్టర్ లిస్ట్ అనేవారు. దానిని ఈ యాప్‌లో సేవ్డ్ పాసింజర్ లిస్ట్‌గా మార్చారు.
- ఇవి కాకుండా పీఎన్ఆర్ స్టేటస్, రైళ్ల కోచ్‌ల వరుస, రిఫండ్ ప్రాసెస్ లాంటి సదుపాయాలు ఈ యాప్‌లో ఉన్నాయి.

# గుడ్లు పచ్చిగా తినొచ్చా?

## ఉడికిస్తేనే మంచిదా?



గుడ్లు మంచి పోషక గనులు! ఒక గుడ్డులో 6-7 గ్రాముల ప్రొటీన్, 5 గ్రాముల కొవ్వు, విటమిన్ ఎ, విటమిన్ డి, బి విటమిన్లతో పాటు కంటికి మేలు చేసే కొలీన్, ల్యూటీన్, జియాగ్జాంతీన్ వంటి పోషకాలూ ఉంటాయి. గుడ్డులోని కొవ్వు ప్రధానంగా పచ్చసొనలో ఉంటుంది. అందుకే కొందరు తెల్లసొన మాత్రమే తింటుంటారు. అయితే గుడ్లలోని కొవ్వు చాలావరకూ అన్‌సాచ్యురేటెడ్ రకాలకు చెందిందే. ఇలాంటి రకం కొవ్వులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు.

- కొందరికి గుడ్లు పడకపోవచ్చు. వీటిని తింటే అలర్జీ రావొచ్చు. సుమారు 2% మంది పిల్లల్లో గుడ్డు అలర్జీ కనిపిస్తుంటుంది. కానీ వీరిలో సగం మంది ఐదేళ్లు వచ్చేసరికి గుడ్డును తట్టుకునే సామర్థ్యం సంతరించుకుంటారు. పదహారేళ్లు వచ్చేసరికి 70% మంది తట్టుకుంటారు.
- గుడ్లలోని ఓవల్బ్యుమిన్, ఓవోట్రాన్స్‌ఫెరిన్, లైసోజోమ్ వంటి ప్రొటీన్లు పడకపోవటం వల్ల అలర్జీ తలెత్తుతుంటుంది. అప్పుడు దద్దు, వాపు, దగ్గు, ఆయాసం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. కొందరు పిల్లల్లో గుడ్లను తిన్న 48 గంటల తర్వాత విరేచనాలు, వాంతి, కడుపు నొప్పి వంటివి వస్తుంటాయి. ఇవి గుడ్డును తట్టుకోలేకపోవటం వల్ల వచ్చే ఇబ్బందులే గానీ అలర్జీ కాదు. పిల్లల్లో రోగనిరోధకశక్తి పరిపక్వమయ్యాక.. అంటే దాదాపు ఏడాది వయసులో గుడ్డును తినటం అలవాటు చేస్తే అలర్జీ తలెత్తకుండా చేయొచ్చు.
- గుడ్లను ఉడికించి తింటే తేలికగా జీర్ణమవుతాయి. కొందరు పచ్చి గుడ్లను తింటే బలమని భావిస్తుంటారు. ఒకవేళ వాటిల్లో సాల్మోనెల్లా బ్యాక్టీరియా ఉన్నట్టయితే ఇన్‌ఫెక్షన్‌కు దారితీస్తుంది. దీంతో తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలు, తీవ్ర జ్వరం రావొచ్చు. అందువల్ల గుడ్లను ఉడికించి, అట్టుగా వేసుకొని తినటమే శ్రేయస్కరం.

# 'ఇ-పాన్ కార్డు డౌన్‌లోడ్'..

## ఈ-మెయిల్ మీకొచ్చిందా?.. అయితే జాగ్రత్త!




ఇ-పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ మీకు ఏదైనా మెయిల్ వచ్చిందా? అయితే జాగ్రత్త! ఈ తరహా మెయిల్స్ సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని తప్పుదోవపట్టించి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే ఇలాంటి దుష్ట పన్నాగమేనని గ్రహించండి. ఇది ఫేక్ మెయిల్ అని స్పష్టం చేసిన కేంద్రం.. ఇలాంటి మెయిల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ఈ తరహా ఆర్థిక, సున్నితమైన సమాచారానికి సంబంధించి వచ్చే ఈ-మెయిల్స్, లింక్‌లు, కాల్స్, ఎస్ఎంఎస్‌కు స్పందించొద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో సూచించింది. (%శీఖిషి జప్తువషిఐ)

**ఇవి గుర్తుంచుకోండి..**


- ఆదాయ పన్నుశాఖ ఎప్పుడూ ఈ-మెయిల్ ద్వారా మీ వ్యక్తిగత సమాచారాన్ని కోరదు.
- మీ పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు, క్రెడిట్ కార్డులు, బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక ఖాతాలకు సంబంధించి యాక్సెస్ చేసే సమాచారాన్ని అభ్యర్థిస్తూ ఐటీశాఖ ఇ-మెయిల్ పంపదని గుర్తుంచుకోండి.
- ఐటీ శాఖ అధికారినని చెప్పుకొనే వ్యక్తుల నుంచి ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌కు మిమ్మల్ని మళ్లించేలా ఏదైనా మెయిల్ వస్తే.. దానికి స్పందించకండి.
- అలాంటి మెయిల్ ద్వారా వచ్చే అటాచ్‌మెంట్‌లను ఓపెన్ చేయొద్దు. ఎందుకంటే వాటిలో మీ కంప్యూటర్/డివైజ్‌కు హాని కలిగించే కోడ్ ఉండొచ్చు. తద్వారా మీ డివైజ్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఎక్కువ.
- ఏవైనా లింక్‌లు వచ్చినా క్లిక్ చేయొద్దు. మీరు అనుమానాస్పద ఇ-మెయిల్/ఫిషింగ్ వెబ్‌సైట్‌లోని లింక్‌లపై క్లిక్ చేస్తే, బ్యాంక్ ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు వంటి గోప్యమైన సమాచారాన్ని ఎంటర్ చేయకండి.
- మీకు వచ్చే మెసేజ్‌లో లింక్‌ను బ్రౌజర్‌లో కట్ చేసి పేస్ట్ చేయొద్దు. మీ కంప్యూటర్‌లలో యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ వాడండి. ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకొనేలా జాగ్రత్త వహించండి.
- మీకు ఏదైనా ఈ తరహాలో ఇ-మెయిల్ వచ్చినా లేదా ఐటీ శాఖ వెబ్‌సైట్‌గా చెప్పుకొనే అనుమానాస్పదంగా మీకు అనిపిస్తే వెంటనే వాటిని webmanager@ incometax.gov.in, incident@cert-in.org.inకు ఫిర్యాదు చేయొచ్చు.



# నిమ్మనీళ్లతో మెదడు చురుగ్గా..

- కీరదోస, ఖర్బూజం, యాపిల్ ఇన్‌ఫ్యూజ్డ్ నీళ్లలా నిమ్మకాయ నీళ్లు కూడా చాలా మంచిది. ఈ నీటిని తాగటం వల్ల-
- శరీరానికి బి1, బి2, బి3, సి విటమిన్లు, పొటాషియం అందుతాయి.
- రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- డీహైడ్రేషన్ ఉండదు.
- మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తాయి.
- మెదడు చురుగ్గా పని చేస్తుంది. ఉల్లాసం, ఉత్సాహం కలుగుతాయి.
- మలబద్ధక సమస్య ఉండదు.
- కీళ్లు బిసుసుకుపోవు.
- మూత్రం, చెమట రూపంలో శరీరంలో పేరుకున్న వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి.
- ఊబకాయం రాదు.
- లెమన్ ఇన్‌ఫ్యూజ్డ్ వాటర్ ఇలా చేయాలి..
- పావు లీటర్ గోరువెచ్చటి నీళ్లలో సగం నిమ్మరసం, ఆరేడు పుదీనా ఆకులు, చెంచా తేనె, చిటికెడు దాల్చినచెక్క పొడి కలిపితే సరిపోతుంది. ఇష్టమైతే రవంత పసుపు, రెండు ఐస్ క్యూబ్స్ కూడా జతచేయొచ్చు. కూల్‌డ్రింక్స్‌కు బదులుగా ఈ నీటిని అలవాటు చేసుకుందామా!

# అంతరిక్షంలోకి 166 మంది అస్థికలు




**జర్మనీ :** ప్రియమైన వారు తమకు దూరమైనా.. వారి జ్ఞాపకాలను మరింత పది లంగా ఉంచుకోవాలని కొన్ని కుటుంబాలు ఎంచుకున్న ప్రయత్నం విషాదాం తమైంది. అంతరిక్షంలోకి అస్థికలను తీసుకెళ్లాలని చేసిన వినూత్న ప్రయోగం విఫలమైంది. చివరిదశలో తలెత్తిన లోపంతో స్పేస్ క్యాప్సుల్ సముద్రంలో కుప్పకూలింది. దీంతో అందులో ఉన్న 166 మంది అవశేషాలు సముద్రగ ర్భంలో కలిసిపోయాయి. వివరాల్లోకి వెళితే.. జర్మనీకి చెందిన 'ది ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ' అనే స్టార్టప్ సంస్థ 'మిషన్ ఇంపాజిబుల్' పేరుతో ఈ ప్రయోగం చేపట్టింది. ఎన్‌వైఎక్స్ క్యాప్సుల్‌ను అభివృద్ధి చేసి జూన్ 23న నింగిలోకి ప్రయోగించింది. ఇందులో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన 166 మంది అస్థికలు, డీఎన్ఏ నమూనాలతో పాటు కొన్ని విత్తనాలు, ఇతరత్రా సామగ్రిని భూదిగువ కక్ష్యలోకి పంపించింది. టెక్సాస్‌కు చెందిన స్పేస్ బరియల్ కంపెనీ సెలెస్టిస్‌తో కలిసి జర్మనీ సంస్థ దీన్ని చేపట్టింది. మిషన్‌లో భాగంగా.. ఈ క్యాప్సుల్ భూమిని పలుమార్లు చుట్టి తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించి సురక్షితంగా కిందకు దిగాల్సి ఉంది. నిర్దేశించినట్లుగానే.. ఈ క్యాప్సుల్ రెండు కక్ష్యలను విజయవం తంగా పూర్తి చేసుకుంది. తిరిగి భూవాతావరణంలోకి చేరుకుంది. భూమికి తిరిగి వచ్చే సమయంలో అనుకోకుండా ప్రయోగ కేంద్రంతో సంబంధాలు కోల్పోయింది. ఆ తర్వాత కొద్ది క్షణాలకే ఈ క్యాప్సుల్ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోయినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రమాదానికి గల కారణలపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. ఈసందర్భంగా అస్థికలు, అవశేషాలు పంపించిన కుటుంబాలకు కంపెనీ క్షమాపణలు తెలియజేసింది. "కొత్త లక్ష్యాలు, వినూత్న అజెండాతో మేం చేపట్టిన ప్రయోగం పాక్షికంగా విజయవంతమైంది. కానీ, అనుకున్న లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించలేకపోయాం. ప్రమాదం కారణంగా ఆ అస్థికలన్నీ సముద్రంలో కలిసిపోయాయి. దీంతో వాటిని రికవరీ చేసే అవకాశం కూడా లేకపోయింది. ఇందుకు మా క్లయింట్లకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. అయితే, ఓ చారిత్రక ప్రయాణంలో భాగమైనందుకు ఆ కుటుంబాలు కాస్త సంతోషంగా ఉంటాయని ఆశిస్తున్నాం" అని 'ది ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ' ఓ ప్రకటనలో వెల్లడించింది.



# నేపాల్-చైనా సరిహద్దులో ఆకస్మిక వరదలు

## భారీగా కొట్టుకుపోయిన వాహనాలు

**నేపాల్ :** నేపాల్, చైనా సరిహద్దులో భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు పోటెత్తాయి. ఇరుదేశాల సరిహద్దులో ఉన్న భోటెకోషి నది ఉప్పొంగడం తో..వరద తాకిడికి మిటేరి వంతెన కొట్టుకుపోయింది. దీంతో నదీ తీరం వెంబడి డ్రైపోర్టులో నిలిపిఉంచిన వాహనాలు కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. వరదల సమయంలో అక్కడ 200 వాహనాలు ఉన్నట్లు సమాచారం. నేపాల్ ప్రాంతంలో అనేకమంది వ్యాపారులు, నేపాల్‌కు చెందిన 12 మంది పోలీసులు వరదల్లో చిక్కుకున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులు నేపాల్ ఆర్మీ సహకారంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున వరద ఒక్కసారిగా ఈ ప్రాంతాన్ని ముంచెత్తడంతో పలు నివాసాలు నీట మునిగినట్లు అధికారులు పేర్కొన్నారు. వరదలో ఎంతమంది కొట్టుకుపోయారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని.. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. డ్రైపోర్టు లోని పలు వాహనాలలో నిద్రిస్తున్న కొంతమంది వాహనాలతో పాటు కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. టిబెటన్ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగానే ఈ వరదలు సంభవించినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉండే త్రిశూలి నదికి కూడా వరద పోటెత్తే అవకాశం ఉండడంతో నదీ తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఏడు ఖండాలు చుట్టేయాలనే కోరికతో

# అనుమతి లేకుండా ల్యాండింగ్..

## యువ పైలట్ అరెస్టు




**యూఎస్ :** అమెరికాకు చెందిన 19 ఏళ్ల పైలట్ ఎటువంటి అనుమతి లేకుండా.. ఏడు ఖండాలు చుట్టేయ డానికి ప్రయత్నించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. యూఎస్ కు చెందిన 19ఏళ్ల పైలట్ ఈథన్ గువ్ ఒంటరిగా ప్రపంచ దేశాలను చుట్టేయాలనే ఆలోచనతో తన విమాన ప్రయాణ మార్గాన్ని మార్చుకొని.. ఎలాంటి అనుమతి లేకుండా అంటార్కిటికాలో దిగే ప్రయత్నం చేశాడు. అయితే అప్పటికే అతడు పలు జాతీయ, అంతర్జాతీయ నిబం ధనలను ఉల్లంఘించినట్లు గుర్తిం చిన చిలీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన ఈథన్ గువ్ అనే పైలట్ ఏడు ఖండాలను చుట్టివేయాలనే ఆలోచనతో అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తన విమాన ప్రయాణ ప్రణాళికలను మార్చివేశాడు. పలు జాతీయ, అంతర్జాతీయ నిబంధన లను ఉల్లంఘిస్తూ.. చివరికి అంటార్కిటికాలోని ఓ ప్రాంతంలో ల్యాండ్ అయ్యా డు. దీంతో వెంటనే అప్రమత్తమైన చిలీ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏరోనాటిక్స్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. సెస్నా-182 విమానంలో 140 రోజులు.. ఇప్పటికే అతడు ఆరు ఖండాల మీదుగా ప్రయాణించినట్లు పేర్కొన్నారు. అతడి వల్ల అంటార్కిటికా, మగల్లన్స్ ప్రాంతాలలో వాయురవాణా భద్రతకు అంతరాయం కలిగినట్లు అధికారులు తెలిపారు. పైలట్ తన ప్రయాణానికి సంబంధించిన సరైన ఆధారాలను చూపడంలో విఫలమయ్యారని అధికారులు పేర్కొన్నారు. పుంటా అరీనాస్ నగరం మీదుగా ప్రయాణించబోతున్నట్లు చూపే తప్పుడు ప్రణాళికను అతడు సమర్పించినట్లు తెలిపారు. అంతర్జాతీయ గగనతల సరిహద్దు నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను అతడికి జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సదరు పైలట్ ఒంటరిగా ఏడు ఖండాలకు ప్రయాణించి విరాళాలను సేకరించి వాటిని క్యాన్సర్ బాధితులకు ఇవ్వాలనే ఆలోచనతో ఈ ప్రయాణం మొదలుపెట్టారని అతడి తరఫు లాయర్ పేర్కొన్నారు.

## అమెరికా కొత్త చట్టంతో..

# 'వీసా ఫీజు'ల భారం

**యూఎస్ :** పన్నుల్లో కోత, వ్యయ నియంత్రణలు, వీసా ఫీజులను పెంచే లక్ష్యంతో అమెరికా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టరూపం దాల్చిన విషయం తెలిసిందే. దీని ద్వారా వీసా దరఖాస్తుదారులపై అదనపు భారం పడనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నాన్-ఇమిగ్రెంట్లకు కొత్తగా 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు'ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తప్పనిసరి చేసింది. అంతేకాకుండా 2026 నుంచి దీన్ని మరింత పెంచేలా నిబంధనలు రూపొందించారు. ఇమిగ్రేషన్ సేవల సంస్థ ఫ్రాగోమెన్ నివేదిక ప్రకారం.. నాన్-ఇమిగ్రెంట్ వీసా జారీ చేసే సమయంలో 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' కింద 250 డాలర్లు తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ఈ రుసుమును పెంచే అధికారం డీహెచ్ఎస్‌కు కల్పించారు. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా 2026 నుంచి ఏటా దీన్ని పెంచే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఫీజును తగ్గించడం కానీ, రద్దు చేయడం కానీ ఉండదు. అయితే, కొన్ని పరిమితులకు లోబడి డీహెచ్ఎస్ మినహాయింపు ఇవ్వనుంది. వీసాదారుడు వీసా నిబంధనలన్నీ కచ్చితంగా పాటించాలి.

### వీటిని పాటించేవారికి..

- ఐ-94 గడువు ముగిసే ఐదు రోజుల కంటే ముందు (కొనసాగింపునకు లేదా స్టేటస్ మార్పు కోసం దరఖాస్తు చేసుకోకుండా) అమెరికాను వీడే వారికి..
- ఐ-94 గడువు కంటే ముందే చట్టపరంగా కొనసాగింపు,




శాశ్వత నివాస అనుమతి లభించిన వారికి మాత్రమే వీసా ఇంటిగ్రిటీ ఫీజు రీఫండ్ అవకాశం ఉంటుంది.

### విదేశీ విద్యార్థులపై ప్రభావం..

అమెరికాలో చదువులు, ఉద్యోగం కోసం వచ్చే వారిపై ఈ చట్టం ప్రభావం చూపనుంది. ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, టూరిస్టులు, హెచ్ 1బీ వీసాపై వచ్చే ఉద్యోగులకు ఆర్థికంగా కొంత భారంగా మారనున్నట్లు తెలుస్తోంది. వీసా ఇంటిగ్రిటీ ఫీజుతోపాటు ఐ-94, ఈఎస్‌టీఏ, ఈవీయూఎస్ ఫీజులు కూడా పెరగనున్నట్లు సమాచారం. శరణార్థులు కొత్తగా, రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకునే వారిపైనా వీసా రుసుం భారం ఎక్కువ కానున్నట్లు తెలుస్తోంది.

# మన గగనతలంపై ఐఎస్ఎస్


## శుభాంశుకు హాయ్ చెప్పిన ఢిల్లీ వాసులు



**న్యూఢిల్లీ :** భారత అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ మన వ్యోమగామి శుభాంశు శుక్లా ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఐఎస్ఎస్ పరిశోధనల్లో నిమగ్నమై ఉన్న ఆయనకు ఢిల్లీ ప్రజలు హాయ్ చెప్పారు. అదెలా అనుకుంటున్నారా..? కొన్ని వందల కిలోమీటర్ల ఎత్తులో తిరిగే ఈ ఐఎస్ఎస్.. తాజాగా దేశ రాజధాని వాసులను కనువిందు చేసింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత నిశీధిలో మిలమిలా మెరుస్తూ ఢిల్లీ గగనతలంపై కన్పించింది. ఈ అరుదైన దృశ్యాలను కెమెరాలో బంధించిన కొందరు.. మన వ్యోమగామి శుభాంశుకు 'హాయ్' అంటూ వాటిని నెట్టింట పంచుకున్నారు. ప్రస్తుతం ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రానున్న రోజుల్లోనూ పలుమార్లు ఇది భారత గగనతలం మీదుగా ప్రయాణిస్తుందని, అప్పుడు సాధారణ పౌరులకు కూడా కన్పించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆకాశంలో మెరిసే వస్తువుల్లో మూడో అతిపెద్దది ఈ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రమే. ఇది మానవ నివాసయోగ్యమైన, మానవ నిర్మిత ఉపగ్రహం. భూమికి సగటున 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న దిగువ కక్ష్యలో పరిభ్రమిస్తుంది. ఇది భూమి చుట్టూ ఒకసారి తిరగడానికి 93 నిమిషాలు పడుతుంది. అంటే రోజుకు 15.5 సార్లు భూమిని చుట్టేస్తుంది. అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా, కెనడా సంయుక్తంగా దీన్ని నిర్వహిస్తుంటాయి. అనేకమంది శాస్త్రవేత్తలు భూమి నుంచి వెళ్లి కొన్ని నెలల పాటు ఇందులో పరిశోధనలు సాగిస్తుంటారు. జూన్ 25న మన వ్యోమగామి శుభాంశు శుక్లా కూడా ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. గతంలోనూ పలుమార్లు భారత గగనతలంలో ఈ స్పేస్ స్టేషన్ కన్పించింది. సూర్యుడి కాంతి దీనిమీద ప్రతిబింబించినప్పుడు.. భూమిపై ఉన్న ప్రజలు దీన్ని చూసేందుకు వీలుంటుంది. సాధారణంగా చంద్రుడు కూడా మనకు ఇలాగే కన్పిస్తాడు. జాబిల్లి అంత ప్రకాశవంతంగా ఉండకపోవడంతో పగటిపూట అంతరి క్ష కేంద్రాన్ని భూమిపై నుంచి మనం గుర్తించలేం. అదే రాత్రివేళల్లో అయితే మెరుస్తూ కన్పిస్తుందని గతంలో నాసా ఓసారి వెల్లడించింది.

# డ్రీమ్‌లైనర్లు భద్రమే.. 1000కి పైగా విమానాలున్నాయ్

## - ప్రమాద ఘటనపై ఎయిరిండియా



**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైన సంగతి తెలిసిందే. ఆ రోజు కుప్పకూలిన విమానం బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ మోడల్ సురక్షితమైనదేనని ఎయిరిండియా వెల్లడించింది. ఆ మోడల్‌కు చెందినవి వెయ్యికిపైగా విమానాలు నడుస్తున్నాయని పేర్కొంది. విమాన ప్రమాదం నేపథ్యంలో పార్లమెంటరీ ప్యానెల్ ముందు ఎయిరిండియా ప్రతినిధులు హాజరై ఈ విషయాలు వెల్లడించారు. ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నామని చెప్పారు. ఈ మీటింగ్‌కు ఎయిరిండియా సీఈఓ విల్సన్ క్యాంప్‌బెల్, పౌరవిమానయాన శాఖ, డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు చెందిన ఉన్నతాధికారులు, ఇండిగో, ఆకాశ సీనియర్ అధికారులు హాజరయ్యారు. భద్రతా పరమైన విధానాల గురించి ఈ సమావేశంలో ఎంపీలు ప్రశ్నలు వేశారని సమాచారం. ఇటీవల వెలుగుచూసిన లోపాలను ఎత్తిచూపారని, తక్షణ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత విమాన ఛార్జీలు పెరగడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారని, వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనంగా ఎత్తిచూపారని వెల్లడించాయి.




# విమానం ఇంజిన్‌లో పడి వ్యక్తి మృతి

**ఇటలీ :** అధికారుల కళ్లు గప్పి ఓ వ్యక్తి విమానాశ్రయం లోని రన్‌వేపైకి దూసుకెళ్లాడు. అక్కడున్న విమానం ఇంజిన్‌లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఇటలీలోని మిలాన్ బెర్గామో విమానాశ్రయంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల వయస్సు ఉన్న ఓ యువకుడు ఎయిర్‌పోర్టు పరిసరాల్లోకి అనుమానాస్పదంగా ప్రవేశించాడు. తన వాహనాన్ని ఎయిర్‌పోర్టు బయట ఉంచేసి.. భద్రతా సిబ్బంది కళ్లు గప్పి.. విమానం పార్కింగ్ జోన్‌కు వెళ్లే అత్యవసర ద్వారాన్ని బలవంతంగా తెరచుకొని రన్‌వే వైపు పరుగు తీశాడు. అక్కడే ఉన్న ఎయిర్‌బస్ ఏ319 సమీపంలోకి వెళ్లేసరికి.. ఇంజిన్ వేగానికి అందులో కూరుకుపోయి ప్రాణాలు కోల్పోయాడు. అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది..హుటాహుటిన అక్కడికి చేరుకొని, ఇంజిన్‌ను ఆపేసి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ఘటనతో కొన్ని గంటలపాటు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే, ఆత్మహత్య చేసుకునేందుకే అతడు ఇలా చేశాడా? వేరే కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు.

# సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులపై ఎన్ఐఏ నజర్




**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై జాతీయ దర్యాప్తు సంస్థ పలు చర్యలు తీసుకుం టున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ, గ్యాంగ్‌స్టర్ గోల్డీ బార్ వంటి వీడియోల పైనా నిషేధం విధించింది. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ఇలాంటి కంటెంట్‌ను కట్టడి చేసే విషయంపై దృష్టిసారించిన ఎన్ఐఏ.. తాజాగా ఇతర ఏజెన్సీలతో కలిసి ఖలిస్థానీ, దేశ వ్యతిరేక పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రెచ్చగొట్టే ధోరణిలో ఉండే పోస్టులను కట్టడి చేసేందుకు దర్యాప్తు సంస్థ సరికొత్త వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది. అధికారిక వర్గాల ప్రకారం.. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక కంటెంట్‌ను కట్టడి చేసే ప్రణాళికలో భాగంగా కొత్త చట్టం రూపొందించి.. సోషల్ మీడి యా ప్లాట్‌ఫామ్‌లకు వాటి బాధ్యతల గురించి అధికారికంగా తెలియ జేస్తారు. సంబంధిత మీడియాల్లో దేశ వ్యతిరేక పోస్టులపై ఆయా సంస్థలు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమా చారం అందించాల్సి ఉంటుంది. విదేశాలలో ఉన్నవారు పెట్టిన పోస్టుల పైనా అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. కొత్త చట్టం ప్రకారం.. విదేశీయులు చేసిన దేశ వ్యతిరేక పోస్టులను రీపోస్టు చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ధోరణితో ఉండే పోస్టులను బ్లాక్ చేసేలా ఇప్పటికే ఓ ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంలో సదరు సోషల్ మీడియా ఖాతాదారులపై తీసుకోవాల్సిన చర్యలను ఖరారు చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ, న్యాయ మంత్రిత్వశాఖ, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

# ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదు

## ట్రంప్‌నకు బ్రెజిల్ అధ్యక్షుడి కౌంటర్



**బ్రెజిల్ :** అమెరికా విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తానంటూ ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ బెదిరింపులపై తాజాగా బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డిసిల్వా స్పందిస్తూ.. ట్రంప్‌నకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచం ఇంతకుముందులా లేదని.. కాబట్టి చక్రవర్తి అవసరం లేదని వ్యాఖ్యానించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగిం పు కార్యక్రమంలో లూలా మాట్లాడుతూ.. 'ప్రపంచం మునుపటిలా లేదు మారిపోయింది. కాబట్టి మనకు చక్రవర్తి అవసరం లేదు. మన దేశాలు సార్వ భౌమాధికారాన్ని కలిగిఉన్నాయి. ట్రంప్ సుంకాలను జారీ చేస్తే.. ఇతర దేశాలకు అదే చేసే హక్కు ఉంది. అగ్రరాజ్యానికి అధ్యక్షుడైన ఆయన సుంకాల గురించి సోషల్ మీడియాలో ప్రపంచాన్ని బెదిరించడం బాధ్యతారాహిత్యంగా భావిస్తున్నా. ఇలాంటి అంశాలపై ఇతర దేశాలతో మాట్లాడేందుకు చాలా వేదికలు ఉన్నాయి' అని పేర్కొన్నారు. ఒకరిని ఎదుర్కోవడం కోసం బ్రిక్స్ ఎవరికీ హాని చేయదని, కానీ రాజకీయాలు చేసేందుకు మరో ఉదాహరణ ఉండాలని మాత్రమే ఈ కూటమి కోరుకుంటోందని లూలా వ్యాఖ్యానించారు. బ్రిక్స్ సదస్సు జరుగుతున్న వేళ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో ఒక పోస్టు పెట్టారు. అందులో 'బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10 శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు' అని పేర్కొన్నారు. ట్రంప్ హెచ్చరికలపై చైనా ఆచితూచి స్పందించింది. బ్రిక్స్ ఘర్షణను కోరుకునే కూటమి కాదని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ స్పష్టం చేశారు. ఏ ఒక్క దేశాన్నీ అది లక్ష్యంగా చేసుకోదన్నారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన లీవిట్ మాట్లాడుతూ.. బ్రిక్స్ సదస్సును ట్రంప్ నిశితంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అందులోని దేశాలు బలపడుతున్నా యని ఆయన అనుకోవడం లేదన్నారు. కానీ అమెరికా ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ట్రంప్ భావిస్తున్నారన్నారు. అమెరికా ఫస్ట్ విధానానికి అధ్యక్షుడు కట్టుబడి ఉన్నారని తెలిపారు.



# వారిని భారత్‌కు పంపించేయండి

## బ్రిటన్ మహిళ జాత్యహంకార వ్యాఖ్యలు


**లండన్ :** లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో పనిచేసే సిబ్బందిలో ఎక్కువ మంది ఇంగ్లీషులో మాట్లాడటం లేదంటూ బ్రిటన్‌కు చెందిన ఓ మహిళ ఆరోపించారు. వారంతా భారత్, ఆసియా దేశాలకు చెందినవారంటూ ఆమె చేసిన పోస్టుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో ఆ మహిళ చేసిన పోస్టు వైరల్‌గా మారింది. అసలేం జరిగిందంటే.. లూసీ వైట్ అనే మహిళ సోమవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. అందులో తాను ఇప్పుడే లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో దిగానని, ఇక్కడ ఎక్కువగా భారత్, ఆసియా దేశాలకు చెందిన సిబ్బంది పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. వారంతా ఒక్క మాట కూడా ఆంగ్లంలో మాట్లాడలేకపోతున్నారని ఆరోపించారు. ఇంగ్లీషులో మాట్లాడాలని కోరితే.. వారు తనపై జాత్యహంకారమనే ముద్ర వేసేందుకు ప్రయత్నించారన్నారు. ఈసందర్భంగా వారందరినీ దేశం నుంచి బహిష్కరించాలని లూసీ పిలుపునిచ్చారు. ఇంగ్లీషు రాని వారిని ఇలా విమానాశ్రయంలో సిబ్బందిగా ఉంచితే పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తారంటూ ఆమె ఆక్షేపించారు. ఇది కాస్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఇక, ఈ పోస్టుపై కొందరు లూసీకి మద్దతుగా మాట్లాడుతుండగా.. మరికొందరు ఆమెను జాత్యహంకారి అని పేర్కొంటూ విమర్శలు చేస్తున్నారు. 'మీరు హిందీ మాట్లాడగలరా? విమానాశ్రయ సిబ్బంది ఒక్క మాట కూడా ఇంగ్లీషులో మాట్లాడలేకపోతే.. వారు చెప్పిన సమాధానాలు మీకు ఎలా తెలిశాయి' అంటూ ఓ నెటిజన్ ఆమెను ప్రశ్నించారు. 'ఇవన్నీ పూర్తిగా కల్పితం. హీత్రూ విమానాశ్రయంలో చాలామంది సిబ్బంది ఆసియా సంతతికి చెందినవారు ఉన్నారు. వారందరూ ఇంగ్లీష్ మాట్లాడతారు' అని మరో నెటిజన్ స్పందించారు.

# శ్రీ రాముడు మా దేశంలోనే జన్మించాడు

## నేపాల్ ప్రధాని వివాదాస్పద వ్యాఖ్యలు



శ్రీ రాముడి జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. సోమవారం కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని ఆయన అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్టి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని తెలిపింది.



## క్రికెట్‌లో కన్నా.. వింబుల్డన్‌లోనే
### ఎక్కువ ఒత్తిడి ఉంటుంది : విరాట్ కోహ్లీ

లండన్‌లోని సెంటర్ కోర్టులో జకోవిచ్, అలెక్స్ డి మినార్ మధ్య సోమవారం వింబుల్డన్ మ్యాచ్ జరిగింది. దీన్ని సతీసమేతంగా విరాట్‌కోహ్లీ వీక్షించాడు. ఈ మ్యాచ్ అనంతరం ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో మాట్లాడాడు. క్రికెట్ కన్నా.. వింబుల్డన్‌లోనే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌లు ఉన్నప్పుడు ఎంత తీవ్రమైన ఒత్తిడి ఉంటుందో, ప్రతి వింబుల్డన్ మ్యాచులోనూ అంతే స్థాయిలో ఉంటుందని వివరించాడు. ప్రేక్షకులతో కిక్కిరిసిన క్రికెట్ మైదానంలో ఆడటం కంటే.. సెంట్రల్ కోర్టులో వింబుల్డన్ ఆడటమే కాస్త కష్టమన్నాడు. ఇటీవలే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయోత్సవం సందర్భంగా బెంగళూరులో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాత కోహ్లీ మళ్లీ ఇప్పుడే బయట కనిపించాడు. 'క్రికెట్‌లో అభిమానులు ఆటగాళ్లకు దూరంగా ఉంటారు. కేవలం బౌండరీ దగ్గర ఫీల్డింగ్ చేసేవాళ్లే ప్రేక్షకులకు కాస్త దగ్గరగా ఉంటారు. కానీ వింబుల్డన్‌లో అలా కాదు. జనాలు మనకు చాలా దగ్గరగా ఉంటారు. ఇది ఒత్తిడిని పెంచుతుంది. ఈ కారణంగానే నాకు టెన్నిస్ ఆటగాళ్లంటే అపారమైన గౌరవం ఉంది. వీళ్లు శారీరకంగా, మానసికంగా తమ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం నిజంగా గ్రేట్. వరల్డ్ కప్‌లో ఇండియా, పాకిస్థాన్ మ్యాచుల్లో మాత్రమే కాళ్లు వణికేంత ఒత్తిడి ఉంటుంది. కానీ టెన్నిస్ ఆటగాళ్లు క్వార్టర్ ఫైనల్ నుంచి ఫైనల్ వరకు ఇదే రకమైన ఒత్తిడిని ఎదుర్కొంటారు' అని విరాట్ కోహ్లీ అన్నాడు.

# 'శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు'

### ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మార్క్ బుచర్

ఇంగ్లాండ్‌లో పర్యటిస్తున్న టీమ్‌ఇండియా అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఇందులోభాగంగా ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ముగిశాయి. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ అయిదు వికెట్ల తేడాతో గెలిస్తే, రెండో మ్యాచ్‌లో భారత జట్టు 336 పరుగుల తేడాతో రికార్డు విజయం సాధించింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్‌ఇండియా నూతన టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాణించాడు. ముఖ్యంగా రెండో టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ద్విశతకం (269) బాదిన గిల్, రెండో ఇన్నింగ్స్‌లోనూ భారీ శతకం (161) సాధించాడు. ఈ నేపథ్యంలో భారత జట్టు సారథిపై.. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మార్క్ బుచర్ ప్రశంసల వర్షం కురిపించాడు. శుభ్‌మన్ గిల్.. బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్‌కోహ్లీ, సచిన్ తెందుల్కర్ స్థానాన్ని భర్తీ చేశాడని, నాలుగో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడని బుచర్ కొనియాడాడు. 'టీమ్‌ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరించడమంటే సాదాసీదా విషయం కాదు. విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ గిల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో.. విరాట్ కోహ్లీ స్థానాన్ని చాలా తేలికగా భర్తీ చేశాడు. నాలుగో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. మంచినీళ్ల ప్రాయంలా పరుగుల వరద పారిస్తున్నాడు. టెక్నికల్‌గా కూడా గిల్ బ్యాటింగ్ బాగుంది. ఈ సిరీస్‌లో చక్కగా రాణిస్తున్నాడు. ఇప్పటికే దాదాపు 600 వరకు పరుగులు రాబట్టాడు' అని బుచర్ విశ్లేషించాడు. అలాగే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ గురించి కూడా అతడు మాట్లాడాడు. 'టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ జోడీ చక్కగా ఓపెనింగ్ చేస్తోంది. వీరిద్దరూ వేగంగా పరుగులు సాధిస్తున్నారు. షార్ట్ బాల్స్ విషయంలో మాత్రం జైస్వాల్ కాస్త ఇబ్బందిపడుతున్నాడు. అతడు ఆ ఒక్క లోపాన్ని సరిచేసుకుంటే సరిపోతుంది' అని మార్క్ బుచర్ సూచించాడు.



## జోఫ్రా ఆర్చర్‌ను లార్డ్స్‌లో ఆడించాలి: జేమ్స్ అండర్సన్

లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియాల మధ్య జులై 10 నుంచి మూడో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఇందులో ఇంగ్లిష్ జట్టులో జోఫ్రా ఆర్చర్‌ను ఆడించాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ జేమ్స్ అండర్సన్ సూచించాడు. ఫిట్‌నెస్ సమస్యలు, గాయాల కారణంగా 2021 ఫిబ్రవరి నుంచి జోఫ్రా ఆర్చర్ టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేదు. అతడు ఇటీవలే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఓ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. అలాగే భారత్‌తో జరిగిన రెండో మ్యాచ్ కోసం ఇంగ్లాండ్ స్క్వాడ్‌లో భాగమయ్యాడు. కానీ తుది జట్టులో మాత్రం స్థానం పదిలం చేసుకోలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 336 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా చేతిలో ఓటమి పాలైంది. దీంతో భారతజట్టు సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈనేపథ్యంలో ఆర్చర్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని జేమ్స్ అండర్సన్ ఇంగ్లాండ్ సెలక్టర్లకు సూచిస్తున్నాడు. 'నాకు తెలిసి.. జోఫ్రా ఆర్చర్ మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఆడతాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇటీవలే అతడు ఓ మ్యాచ్‌లో




పాల్గొన్నాడు. లార్డ్స్‌లో అతన్ని ఆడించకుంటే పొరపాటే అవుతుంది' అని జేమ్స్ అండర్సన్ అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్ హెడ్‌కోచ్ బ్రెండన్ మెకల్లమ్ (%దీతీవఅనశీఅ వీఎజబశ్రీశ్రీబఎ%) మూడో మ్యాచ్‌కు ముందు ఆర్చర్ ఫిట్‌నెస్ గురించి మాట్లాడాడు. 'జోఫ్రా ఆర్చర్ ప్రస్తుతం ఫిట్‌గా కనిపిస్తున్నాడు. మూడో టెస్ట్ మ్యాచ్ ఎంపిక కోసం అతన్ని పరిగణనలోకి తీసుకుంటాం. అతడు టెస్ట్ క్రికెట్‌కు ఏం చేయగలడో మాకు తెలుసు' అని మెకల్లమ్ అన్నాడు.




## లాభాల్లో ముగిసిన సూచీలు
### ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం ఫ్లాట్‌గా కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మరోవైపు ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కొనసాగుతోంది. ఇప్పటికే వివిధ దేశాలపై టారిఫ్‌లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్- అమెరికా ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 83,387.03 వద్ద (క్రితం ముగింపు 83,442.50) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా ఫ్లాట్‌గా కొనసాగిన సూచీ.. ఇంట్రాడేలో 83,320.95 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరి అరగంటలో కొనుగోళ్లు మద్దతు కలిసొచ్చింది. దీంతో 270.01 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 83,712.51 వద్ద ముగిసింది. నిఫ్టీ 61.20 పాయింట్ల లాభంతో 25,5222.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎటర్నల్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ, బీఈఎల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.37 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,333 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఉద్యోగం పోయిన బాధ
# ఏఐతో పంచుకోవాలట
### లేఆఫ్‌లపై మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ సలహా




**టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ఇటీవల భారీ సంఖ్యలో లేఆఫ్‌లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒకేసారి దాదాపు 9000 మందికి నోటీసులిచ్చింది. ఈ నేపథ్యంలో ఉద్యోగాలు కోల్పోయిన వారికి కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఇచ్చిన సలహా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ ఉద్యోగులు బాధ నుంచి బయటపడేందుకు ఏఐ చాట్‌బాట్‌లతో మాట్లాడాలని ఆయన సూచించడం గమనార్హం.**

లేఆఫ్‌ల ప్రకటన అనంతరం మైక్రోసాఫ్ట్‌లోని ఎక్స్‌బాక్స్ గేమ్ స్టూడియోస్‌లో పనిచేసే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మాట్ టర్న్‌బుల్ తన లింక్డ్‌ఇన్‌లో పోస్ట్ చేశారు. "ఇది చాలా కష్ట సమయం. ఈ లేఆఫ్‌లను మీరు ఎదుర్కోవాలన్నా.. దాన్నుంచి బయటపడి ముందుకుసాగాలన్నా మీరు ఒంటరిగా లేరన్న విషయాన్ని మర్చిపోకండి. ఉద్యోగం కోల్పోయిన బాధలో ఉన్నవారికి ఊరట కలిగించేలా లార్జ్ లాంగ్వేజ్ మోడల్ ఏఐ టూల్స్ ఎలా పనిచేస్తాయన్న విషయంపై నేను పరిశోధనలు చేస్తున్నా. చాట్‌జీపీటీ, మైక్రోసాఫ్ట్ కోపైలట్ వంటి ఏఐ టూల్స్ మీకు ఈ విషయంలో మెరుగ్గా సాయపడతాయి. మరింత స్పష్టతతో కెరీర్‌లో ముందుకుసాగడానికి మీరు వాటిని ఉపయోగించుకోవచ్చు. మానసిక బాధ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కెరీర్ కోచ్‌లా సలహాలిస్తాయి. మీ రెజ్యూమ్‌ను మెరుగ్గా రాసుకునేందుకు సాయం చేస్తాయి" అని టర్న్‌బుల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. అయితే, ఈ పోస్ట్‌పై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కృత్రిమమేధ వల్లే కంపెనీలు లేఆఫ్‌లు చేపడుతున్నప్పుడు.. ఆ బాధను పోగొట్టుకునేందుకు మళ్లీ ఏఐ టూల్స్‌ను వాడాలన్న సలహా సముచితం కాదని పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో టర్న్‌బుల్ ఆ పోస్ట్‌ను తొలగించారు.

మైక్రోసాఫ్ట్ ఇటీవల అత్యధిక కోతలను ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 4 శాతం మందిని అంటే దాదాపు 9,100 మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఎక్స్‌బాక్స్, గేమింగ్ డివిజన్లలో ఈ లేఆఫ్‌లు ఇచ్చింది. ఈ ఏడాదిలో కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో 1 శాతం మందిని తొలగించిన కంపెనీ.. ఆ తర్వాత మే నెలలో 6 వేల మందిని ఇంటికి పంపించింది. జూన్‌లోనూ 300 మందికి పైగా ఉద్యోగులను తీసేసింది. ఉద్యోగాలు కోల్పోయిన వారిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రొడక్ట్ డెవలపర్లు ఉన్నారు. కంపెనీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ కోతలు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.




## సింగిల్ క్లిక్‌తో ఆధార్ కేంద్రం
# ఎక్కడుందో తెలుసుకోండిలా..

ఆధార్.. ఈ గుర్తింపు కార్డు గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ప్రతి దానికీ ఇప్పుడు ఆధార్ తప్పనిసరి. అందుకే ఈ డాక్యుమెంట్‌ను ఎప్పుడూ అప్‌డేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. ఏవైనా పొరపాట్లు ఉంటే కచ్చితంగా ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లి సరిచేసుకోవాల్సిందే. చాలా సందర్భాల్లో అలాంటి కేంద్రాలు ఎక్కడున్నాయో తెలుసుకోవడం పెద్ద సమస్యే. ముఖ్యంగా నగరాలకు కొత్తగా వలస వచ్చినవారు, ఒక చోటు నుంచి మరో చోటుకు మారిన వారికి ఈ కేంద్రాల సమాచారం గురించి తెలుసుకోవడం సవాలే. దీనికి పరిష్కారమే భువన్ పోర్టల్. దీని ద్వారా సులువుగా ఆధార్ కేంద్రం ఎక్కడుందో తెలుసుకోవచ్చు.

భారత విశిష్ట ప్రాధికార సంస్థ ఇస్రోకు అనుబంధంగా పనిచేసే నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో కలిసి భువన్ ఆధార్ అనే పోర్టల్‌ను ప్రారంభించింది. దీనిద్వారా ఆధార్ కార్డు హోల్డర్లు మూడు రకాల ప్రీమియం ఫీచర్లను పొందొచ్చు. దగ్గర్లో ఉన్న ఆధార్ కేంద్రాలను తెలుసుకోవడంతో పాటు వాటి దగ్గరకు వెళ్లేందుకు రూట్, ఏ పరిసరాల్లో ఉందో మ్యాప్‌ను కూడా ఈ పోర్టల్ అందిస్తుంది. ఆయా ఆధార్ కేంద్రాల్లో మీకు అవసరమైన సేవలు ఆయా కేంద్రాల్లో లభిస్తాయా? లేదా? అనేది కూడా ఫిల్టర్ చేసి తెలుసుకోవచ్చు. ఎంత దూరంలో ఆధార్ కేంద్రం కావాలో కూడా ఎంపిక చేసుకోవచ్చు.

### ఇలా తెలుసుకోండి..

- భువన్ ఆధార్ పోర్టల్‌కు వెళ్లండి. స్క్రీన్‌కు ఎడమ వైపున మీకు నాలుగు డ్రాప్-డౌన్ ఆప్షన్లు కనిపిస్తాయి.
- దగ్గర్లోని ఆధార్ నమోదు కేంద్రాన్ని తెలుసుకునేందుకు ఆప్షన్లలో 'సెంటర్స్ నియర్‌బై'ను ఎంపిక చేసుకోండి. వెంటనే మీకు దగ్గర్లోకి కేంద్రాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి.
- మీకు ప్రత్యేకంగా ఒక ఆధార్ సేవా కేంద్రం పేరు తెలిస్తే 'సెర్చ్ బై ఆధార్ సేవా కేంద్ర' అనే ఆప్షన్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు.
- పిన్‌కోడ్‌ను ఎంటర్ చేయడం ద్వారా కూడా మీ పరిసర ప్రాంతాల్లో ఆధార్ కేంద్రాలు ఎక్కడున్నాయో తెలుసుకోవచ్చు.
- రాష్ట్రం, జిల్లా, మండలం వంటి వివరాలను ఎంటర్ చేసి ఆయా రాష్ట్రాల్లోని ఆధార్ కేంద్రాల వివరాలన్నింటినీ చూసుకోవచ్చు.
- టూల్స్ అనే సెక్షన్‌పై క్లిక్ చేసి దగ్గర్లోని కేంద్రానికి మార్గాన్ని కూడా చూసుకోవచ్చు.




# యూపీఐ కొత్త పుంతలు..
### స్మార్ట్ డివైజులతో ఆటోమేటిక్‌గా పేమెంట్స్

కారు పార్క్ చేశాక పార్కింగ్ ఫీజు ఆ కారే స్వయంగా చెల్లించేస్తే? మన చేతికున్న వాచీ సాయంతో మెట్రో టికెట్టు తీసుకునే వెసులుబాటు లభిస్తే? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. రాబోయే రోజుల్లో ఇది సాధ్యం కాబోతోంది! ఆ మేర నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూపీఐని మరింత స్మార్ట్‌గా తీర్చిదిద్దుతోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రెడీ వెర్షన్ యూపీఐని సిద్ధం చేస్తోంది. దీనిద్వారా మనిషి అవసరం లేకుండానే ఇంట్లో ఉండే గృహోపకరణాలు, వేరియబుల్స్, కనెక్టెడ్ వెహికల్స్.. వాటంతట అవే చెల్లింపులు చేసేస్తాయి. అంటే రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, స్మార్ట్‌వాచ్‌లు కూడా ఇకపై యూపీఐ లావాదేవీలను నిర్వహించగలవన్నమాట! ప్రస్తుతం మనం ఏదైనా యూపీఐ పేమెంట్ చేయాలంటే మన దగ్గర మొబైల్ ఫోన్ ఉండాల్సిందే. దానికంటూ యూపీఐ ఐడీ ఉంటుంది. ప్రస్తుతం యూపీఐ సర్కిల్ చెల్లింపుల వ్యవస్థ కూడా కొత్తగా అందుబాటులోకి వచ్చింది. అంటే ఒక యూజర్ బ్యాంక్ ఖాతా నుంచి సెకండరీ యూజర్ కూడా చెల్లింపులు చేసే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఆటోపేమెంట్ సదుపాయం కూడా దాదాపు ఇదే కోవలోకి వస్తుంది. ఇప్పుడు ఎన్‌పీఐసీఐ అభివృద్ధి చేస్తున్న కొత్త వ్యవస్థ కూడా మన అవసరం లేకుండా పనిచేస్తుందని 'బిజినెస్ స్టాండర్డ్' ఓ కథనంలో పేర్కొంది. ఆయా డివైజులు కూడా వ్యక్తుల ప్రైమరీ ఖాతాకు అనుసంధానమై ఉంటాయి. వాటికంటూ ప్రత్యేక యూపీఐ ఐడీ కూడా ఉంటుంది. వన్‌టైమ్ అథంటికేషన్ ఆధారంగా ఆయా డివైజులు అనుసంధానం అవుతాయి. ఒకసారి ప్రైమరీ యూజర్ అనుమతి తీసుకున్నాక వ్యక్తి అవసరం లేకుండానే చెల్లింపులు చేస్తాయి. ఈ ఏడాది జరగబోయే గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఈ ఐఓటీ రెడీ యూపీఐని ప్రదర్శించే అవకాశం ఉంది. ప్రస్తుతం నియంత్రణ సంస్థల నుంచి అనుమతుల కోసం ఎన్‌పీసీఐ ఎదురుచూస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గతంలో ఇదే ఫెస్ట్‌లో యూపీఐ సర్కిల్, భారత్ బిల్‌పే సిస్టమ్, యూపీఐ లైట్ ఎక్స్ వంటి చెల్లింపు వ్యవస్థలను ఎన్‌పీసీఐ పరిచయం చేసింది. ఈసారి మరింత వినూత్న ఆలోచనతో ముందుకొస్తోంది.

ఆర్గాన్ న్యూస్
సినిమా / CINEMA
www. organnews.in
organ.today@gmail.com
@organnews

## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ– ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ – మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.

## సోషల్ మీడియాకు బ్రేక్.. శ్రుతి హాసన్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో చిట్‌చాట్ చేస్తుంటారు నటి శ్రుతి హాసన్. తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటుంటారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తాను కొన్ని రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు శ్రుతి హాసన్ తెలిపారు. సోమవారం ఇన్‌స్టాలో తన ఫాలోవర్స్‌ను ఉద్దేశించి ఓ పోస్ట్ చేశారు. కొన్ని రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపారు. నిశ్శబ్దాన్ని ఆస్వాదించాలనుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం శ్రుతి హాసన్ 'కూలీ'లో నటిస్తున్నారు. కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించారు. కథానాయకుడు నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అన్నీ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.






## వైరలవుతోన్న 'హరి హర వీరమల్లు' రన్‌టైమ్

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ దీని రన్‌టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన దీని ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

## రాజమౌళి-మహేశ్ సినిమాపై కనిపించని ప్రచారం





రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో –ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు.

## కీరవాణికి పితృ వియోగం

### తండ్రి శివశక్తి దత్తా కన్నుమూత





ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి కోడూరి శివశక్తి దత్త మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. గేయ రచయిత, స్క్రీన్ రైటర్‌గా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందారు. శివశక్తి దత్త అసలు పేరు కోడూరి సుబ్బారావు, అక్టోబర్ 8 1932లో కొవ్వూరులో జన్మించారు. టాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళికి శివశక్తి దత్త పెదనాన్న అవుతారు. కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటి నుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చారు. కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు. నాగార్జున నటించిన జానికి రాముడు చిత్రానికి పనిచేశారు. నల్లా నల్లాని కళ్ల' పాట నుంచి ఛత్రపతి మన్నేల తింటివిరా, రాజన్న అమ్మా అవని గతేడాది వచ్చిన హనుమాన్ థీమ్ సాంగ్ వరకూ ఎన్నో హిట్ పాటలకు సాహిత్యం అందించారు. బాహుబలి 1 మమతల తల్లి, ధీవర, బాహుబలి 2 సాహోరే బాహుబలి, ఎన్టీఆర్: కథానాయకుడు కథానాయక, ఆర్‌ఆర్‌ఆర్ రామం రాఘవమ్, హనుమాన్ అంజనాద్రి థీమ్, పాటలను ఆయనే రాశారు. శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు. సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఆయన తమ్ముడు. శివశక్తి దత్త మరణంతో చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. చిరంజీవి సహా సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం మహా ప్రస్తానంలో నిర్వహించారు.



## రూ.5 కోట్లు నష్టపరిహారం చెల్లించండి

### నయనతారకు చంద్రముఖి నిర్మాత షాక్

నటి నయనతార డాక్యుమెంటరీలో స్థానం పొందిన 'చంద్రముఖి' సన్నివేశాలు తొలగించాలని దాఖలైన పిటిషన్‌పై డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ, నెట్‌ఫ్లిక్స్ జవాబు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. నటి నయనతార, డైరక్టర్ విఘ్నేశ్ శివన్ వివాహ వేడుకలు, వారికి సంబంధించిన వీడియో రికార్డులను డాక్యుమెంటరీగా నిర్మించిన డార్క్ స్టూడియో 2024లో నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌లో విడుదల చేసింది. ఇందులో నటుడు ధనుష్‌కు చెందిన వండర్‌బార్ ఫిలిమ్స్ నిర్మించిన నానుం రౌడీదాన్ షూటింగ్‌లో తీసిన సన్నివేశాలు చోటుచేసుకున్నాయని, తన అనుమతి లేకుండా నానుం రౌడీదాన్ షూటింగ్ సన్నివేశాలు ఉపయోగించినట్లు నటుడు ధనుష్ మద్రాసు హైకోర్టులో కేసు వేశారు. ఈ కేసు విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ డాక్యుమెంటరీలో చంద్రముఖి సినిమాలో స్థానం పొందిన కొన్ని సన్నివేశాలను అనుమతి లేకుండా ఉపయోగించారని, రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని చంద్రముఖి సినిమా కాపీరైట్ పొందిన ఏబీ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని సోమవారం విచారించిన మద్రాసు హైకోర్టు డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ డార్క్ స్టూడియో, నెట్‌ఫ్లిక్స్ రెండు వారాల్లో జవాబివ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది.

## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా

### విలన్‌గా హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ అంటూ ప్రచారం



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ– చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

Edited,Printed, Published and Owned by DHANDYALA RAVI KUMAR, Printed at Gayathri Printers, Plot no: 69 to 75, 4th Line, IDA, Khanapuram, Khammam -507002.Telangana.
EDITOR: DHANDYALA RAVI KUMAR. RNI NO: APTEL/2008/26868. Ph: 9848156178, mail: organ.today@gmail.com , website : www.organnews.in